/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
09-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 281
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, గురువారం, తిథి. ఏకాదశి ఉ.10.42 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, సా:09.57 వరకు, వర్జ్యం: ఉ.07.07-08.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.07-10.52 వరకు, రాహుకాలం: మ.01.24-02.49 వరకు


## బీజేపీ మాదిగ విశ్వరూప సభ..

### 11న రాష్ట్రానికి మరోసారి ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. బీజేపీ కూడా తమ అగ్రనేతలను ఆహ్వానిస్తూ ప్రచార హోరును పెంచింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ బీసీ ఆత్మగౌరవ సభకు హాజరైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఈ నెల 11న రాష్ట్రానికి మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాన మంత్రి పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి మోడీ రానున్నారు. 5 గంటల నుండి 5.40 వరకు పరేడ్ గ్రౌండ్ ..మిగతా 2లో

# నోట్ల కట్టలతో.. ఓట్లు కొనలేరు

ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం వారి ఓటే.. మీ ఓటే తలరాతలను నిలబెడుతుంది: సీఎం



**చెన్నూరులో చెల్లని నోటు బెల్లంపల్లిలో చెల్లుతుందా..?**

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 50 ఏళ్ల వెనుకకే...

ధరణి తీసేస్తే దళారులు మొదలవుతారు

బెల్లంపల్లి దళిత బిడ్డ చిన్నయ్యను గెలిపిస్తే మరింత అభివృద్ధి

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**మంచిర్యాల, నవంబర్ 8 (మనం ప్రతినిధి):** చెన్నూరులో చెల్లని నోటు బెల్లంపల్లిలో ఎలా చెల్లుతుంది.. చెన్నూరు ప్రజలు ఓటమిపాలు చేసిన వినోద్ బెల్లంపల్లిలో ఎలా గెలుస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యానించారు. నోట్ల కట్టలతో ..మిగతా 2లో





## ఇంకా ఎంత దిగజారుతారు..?

### నితీష్ వ్యాఖ్యలపై ప్రధాని ఫైర్

**భోపాల్, నవంబర్ 8 :** జనాభా నియంత్రణలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విరుచుకుపడ్డారు. ఈ విషయంలో ప్రతిపక్షాల మౌనాన్ని ఆయన ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోని గునా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన.. నితీష్ వ్యాఖ్యలు దేశానికి అవమానకరమని అన్నారు. 'భారత కూటమికి చెందిన ప్రధాన నాయకుడు బిహార్ అసెంబ్లీలో మహిళలపై అసభ్య ..మిగతా 2లో



## ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దు

### కాసులకు అమ్ముడుపోయే పార్టీ కాంగ్రెస్

సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ కుట్ర

బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో అల్లాడుతున్న కరీంనగర్

వ్యాపారస్తులు సైతం వ్యాపారాలు చేసుకోలేని దుస్థితి

మీ పక్షాన నిరంతరం పోరాడుతున్న బీజేపీకి మద్దతివ్వండి

పేదల ప్రభుత్వాన్ని తీసుకువద్దాం...

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్

**కరీంనగర్, నవంబర్ 8 (మనం బ్యూరో):** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తున డబ్బులు పంచారని ఆరోపించారు. కరీంనగర్‌లోనూ సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చే కుట్ర జరుగుతోందన్నారు. కరీంనగర్ ..మిగతా 2లో



## మహిళలపై సీఎం వ్యాఖ్యలపై దుమారం

వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన

అసెంబ్లీలోనే క్షమాపణలు చెప్పిన నితీశ్

**బీహార్, నవంబర్ 8:** బీహార్ అసెంబ్లీలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని సష్టించాయి. ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ముఖ్యంగా మహిళా ప్రజా ..మిగతా 2లో

## ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ప్రాజెక్టులకు మేము అడ్డుపడ్డమా

అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధం

ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్



**హుస్నాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్):** యావత్తు తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, హుస్నాబాద్‌లో దానికంటే రెండింతల మార్పు ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ఎందుకంటే పది సంవత్సరాలు చేసిన ఇక్కడి శాసనసభ్యుడు అసమర్ధుడని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సతీమణి మంజులతో ..మిగతా 2లో

## నీ ముక్కు నేలకు రాస్తావా..

కేసీఆర్‌కు రేవంత్ సవాల్

24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే

బరాబర్ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం


ధరణి ముసుగులో కేసీఆర్ కుటుంబం హైదరాబాద్ పరిసర భూములను కబ్జా

కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు మింగిన కేసీఆర్

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**ఆదిలాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్):** 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఐటిడీఏలను నిర్వీరియం చేసింది బీఆర్ఎస్ అని మండిపడ్డారు. గిరిజనేతులను నిండా ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలను దత్తత తీసుకుని అన్ని ప్రాంతాలతో ముందుకు తీసుకెల్లుతామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం బిచ్చ మెత్తుకునేదన్నారు. సదర్ మాట్, కడెం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ కాదా? కరెండ్ ఎక్కడ పోతది. గంటల కరెంట్ ఇస్తున్నావాసబ్ స్టేషన్‌కు పోదాం. 24 గంటల కరెంట్ ఇస్తే మేము నామినేషన్ వేయము.. సీఎం కేసిఆర్‌కు సవాల్ విసిరారు. సవాల్‌కు ఒప్పుకుంటావా లేదంటే ఇంద్రవెల్లిలో ముక్కునేలకు రాస్తావా అని సవాల్ విసిరారు. 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే బాధ్యత ..మిగతా 2లో



## షెడ్యూల్ ఖరారు

డిసెంబర్ రెండో వారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..?

**న్యూఢిల్లీ, నవంబర్ 8 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. డిసెంబర్ రెండో వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని, క్రిస్మస్‌కి ఒక రోజు ముందు ఈ సమావేశాలు ముగియవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 3న ఐదు ..మిగతా 2లో

## ఆరు గ్యారెంటీలే కాదు..

### నేను మరో హామీ ఇస్తున్న..!

కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 8 (మనం న్యూస్): 6 గ్యారెంటీలకంటే నేను ఇంకో పథకం ఇస్తున్న అదే ప్రశాంతమైన ఖమ్మం అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకప్పుడు ఈ కాలనీ నుంచి అర్ధరాత్రి కూడా నీళ్లకోసం ఫోన్‌లు వచ్చేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నేను మంచి సన్నిహితులం మని తెలిపారు. ఆ రోజున ఖమ్మం మొత్తానికి చిన్న పార్క్ కూడా ఉండేది కాదని తెలిపారు. పెరిగే ఖమ్మంను చూసి కబ్జాలకు గురవుతున్న.. 500 ఎకరాల్లో వెలుగుమట్ల పార్కును ఏర్పాటు చేశానని తెలిపారు. మంత్రి ఓ మాఫియాను తయారు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత వాతావరణంను విచ్చిన్నం చేశారని అన్నారు. డిసెంబర్ 3న తర్వాత ఇవేమీ ఉండవన్నారు. తండ్రి ఉగ్రవాదుల ..మిగతా 2లో

**తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసుల సోదాలు..** 2

## కేసీఆర్‌ను గద్దె దింపడమే నా లక్ష్యం

అది బీజేపీతో సాధ్యం కాలేదు..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



వివరాలు.. 2లో

## సీఎం కేసీఆర్ ఏకే 47 లాంటోడు

గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్

నేడు కేసీఆర్ నామినేషన్ నేపథ్యంలో హరీష్‌రావు పరిశీలన

వివరాలు.. 3లో



## మీరు చూసింది ట్రైలర్ మాత్రమే..

### ఇంకా చాలా ఉంది..

పారిశ్రామికవేత్తల సమస్యలన్నీ తీరుస్తాం

విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామిక వృద్ధి

పారిశ్రామికవేత్తలతో సమావేశంలో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 8 (మనం న్యూస్):** ది పార్క్ హోటల్ తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సోమాజిగూడలో ఇంటరాక్టివ్ మీటింగ్‌కు మంత్రి కేటీఆర్ హాజరై ఎన్నికల్లో పారిశ్రామికవేత్తల మద్దతు కోరారు. తాను ఇక్కడికి పూర్తి రాజకీయ నాయకుడుగానే వచ్చానని, మీ మద్దతు కావాలని పారిశ్రామిక వేత్తలను ఆయన కోరారు. పారిశ్రామికవేత్తలాగా కాకుండా ..మిగతా 2లో

**మంచిమాట**

గొడవకి అవకాశం ఉన్న సమయంలో మౌనంగా ఉండండి. గొడవ తప్పదు అనుకుంటే బయటకు వెళ్ళండి, కానీ బంధాన్ని నిలుపుకోండి.

**శుభోదయం**



## ఇంకా ఎంత దిగజారుతారు..?

(మొదటిపేజీ తరువాయి)

పదజాలం ప్రయోగించాడు. భారత కూటమిలోని ఏ నాయకుడు దీనికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది వారికి ఏమాత్రం అవమానకరంగా కనిపించట్లేదు. మహిళల గురించి ఇలా ఆలోచించే వ్యక్తులు మీకు ఏం మంచి చేయగలరు? మన అమ్మా, అక్కాచెల్లెళ్ల పట్ల ఇలాంటి దుర్మార్గపు వైఖరి ఉన్నవాళ్లు మన దేశాన్ని అవమానిస్తున్నారు' అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇంకా ఎంత దిగజారిపోతారని ఇండియా కూటమిని ఉద్దేశించి ప్రశ్నించారు. స్త్రీలు చదువుకుంటే.. భర్తలను కంట్రోల్లో పెట్టి జనాభాను తగ్గిస్తారని జనాభా నియంత్రణపై మాట్లాడిన నితీష్ కుమార్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. మహిళలు విద్యావంతులైతే కలయిక వేళ భర్తలను అదుపులో పెడతారని, తద్వారా జనాభా తగ్గుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. మహిళలు విద్యావంతులు అవుతున్నందువల్లే ఒకప్పుడు 4.3గా ఉన్న జననాల రేటు ప్రస్తుతం 2.9కు తగ్గిందని, త్వరలోనే 2కు చేరుతుందని నితీశ్ అసెంబ్లీలో అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ సహా ప్రముఖులు చిరునవ్వులు కురిపించారు. సీఎం వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని అసెంబ్లీలో బీజేపీ మహిళా ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. నితీష్ వ్యాఖ్యలు అవమానకరమని తక్షణమే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. దీంతో ఎట్టకేలకు నితీష్ కుమార్ క్షమాపణలు చెప్పారు.

## బీజేపీ మాదిగ విశ్వరూప సభ..

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగ సభలో నరేంద్రమోడీ పాల్గొననున్నారు. అనంతరం6 గంటలకు బేగంపేట నుంచి తిరిగి వెళ్లనున్నారు. మాదిగ ఉప కులాల (మాదిగ విశ్వరూప బహిరంగ సభ) బహిరంగ సభలో ఎస్సీ కులాల వర్గీకరణపై మోడీ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు బీజేపీలోని పలు వర్గాలు తెలిపాయి. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో బీజేపీ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని రాక నేపథ్యంలో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మహిళలపై సీఎం వ్యాఖ్యలపై దుమారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అసెంబ్లీలోకి అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు. చివరకు ఆయన మరో ద్వారం నుంచి లోపలకు వెళ్లాల్సి వచ్చింది. తన వ్యాఖ్యలు సష్టించిన కలకలం ఆయనకు అర్థమైంది. నిరసన సెగ నితీశ్‌కు చురక అంటించింది. అంతే.. తప్పును గ్రహించిన నితీశ్, క్షమాపణ కోరుతూ తనను తానే నిందించుకున్నారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటించారు. తాను కేవలం మహిళా విద్య గురించి మాత్రమే మాట్లాడానని, తన ప్రకటనను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. ఇంత రచ్చకు కారణమైన ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా దెబ్బకొడతాయా లేక క్షమాపణ కోరడం వల్ల నష్టాన్ని నివారిస్తుందా అన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతున్నారు. 'ఒక మహిళ కోరుకుంటే, ఆమె జనాభాను నియంత్రించగలదు' అని చెప్పాలనుకున్నారు. కానీ ఆయన అంతటితో ఆగలేదు. 'మహిళ కోరుకుంటే తన భర్తను సెక్స్ చేయకుండా ఆపగలదు' అంటూ వివాదాన్ని రాజేశారు. నితీష్ కుమార్ చేసిన ఈ ప్రకటన తీవ్ర కలకలాన్ని సష్టించింది. నితీశ్ కుమార్ సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడారని, అందరికీ అర్థమయ్యే భాషలో వివరించారని కొందరు సమర్థించుకొచ్చే ప్రయత్నం చేశారు. కానీ నితీష్ కుమార్ చేసిన ఆ ప్రకటన మహిళా ఎమ్మెల్యేలను తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను అందరూ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ మెయిన్ ఎంట్రన్స్ గేట్ వద్ద సీఎంను ఘెరావ్ చేశారు. సీఎం లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. చేసేది లేక మరో ద్వారం నుంచి నితీశ్ అసెంబ్లీ లోపలకు వెళ్లారు. సభ లోపల కూడా నిరసన జ్వాలలు ఆగలేదు. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి మరీ గోల చేశారు. సీఎం వ్యాఖ్యలను తప్పుబడుతూ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో నితీశ్ కుమార్ తన వ్యాఖ్యలపై అసెంబ్లీలోనే వివరణ ఇస్తూ క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యలకు తానే సిగ్గుపడుతున్నానన్నారు. 'నన్ను నేను విమర్శించుకుంటున్నా ను. నా వ్యాఖ్యల పట్ల సిగ్గుపడటమే కాకుండా విచారం కూడా వ్య క్తం చేస్తున్నాను. నేను మహిళలకు అండగా ఉంటాను. తాను కేవలం మహిళా విద్య గురించే మాట్లాడాను. మహిళలు చదువుకుంటే జనాభా పెరగదు అన్నదే తన మాటల అర్థం' అంటూ వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలతో ఏకీభవిస్తూ కొందరు సమర్థించినప్పటికీ.. తాను తన మాటలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించారు.

బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను సమర్థిస్తూ ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడిన అంశాన్ని సరైన కోణంలో చూడాలని కోరారు. ఆయన మాటల్లో అభ్యంతరకరం ఏమీ లేదని, సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా పాఠశాలల్లో పిల్లలకు ఈ విషయాలు చెబుతారని తెలిపారు. ఆయన మాటలను ఎవరైనా తప్పుగా అర్థం చేసుకుంటే అది సరికాదని అన్నారు. సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడ్డానికి ప్రజలు సిగ్గుపడుతుంటారని, నితీశ్ కేవలం జనాభా నియంత్రణ గురించి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారని అన్నారు.

## షెడ్యూల్ ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల ఓట్ల లెక్కింపు తర్వాత కొన్ని రోజులకు పార్లమెంట్ సెషన్స్ ప్రారంభం కావచ్చని తెలుస్తోంది. ఐపీసీ, సీఆర్‌పీసీ మరియు ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో మూడు కీలక బిల్లులను శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ బిల్లులపై హోమ్ శాఖ స్టాండింగ్ కమిటీ ఆమెదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంట్లో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రతిపక్షాలు, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ల నిరసన మధ్య ఈ బిల్లు పార్లమెంట్ ముందుకు రాలేదు. సీఈసీ, ఈసీ హోదాలను క్యాబినెట్ కార్యదర్శికి సమానంగా తీసుకురావడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ప్రస్తుతం వారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాను అనుభవిస్తున్నారు. సాధారణంగా శీతాకాల సమావేశాలు నవంబర్ మూడో వారంలో ప్రారంభమై డిసెంబర్ 25 లోపు ముగుస్తాయి.

# నోట్ల కట్టలతో ఓట్లు కొనలేరు

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లను కొనలేరని, బెల్లంపల్లి ప్రజలు బిఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. బుధవారం బెల్లంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొ న్న కెసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం తమ ఓటేనని మీ ఓటే తలరాతలను నిలబెడుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక అభివృద్ధి సంక్షేమాలను ప్రవేశపెట్టామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లని, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో చెన్నూరులో పోటీ చేసి చిత్తుగా ఓడిపోయిన గడ్డం వినోద్ బెల్లంపల్లి ప్రజలు ఎలా గెలిపిస్తారన్నా. గత పాలకుల హయాంలో తెలంగాణ నయా వంచనకు గురైందని, వారి చేతుల్లో నలిగిపోయిన తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీల చేతుల్లో పెడితే 50 సంవత్సరాలు మళ్లీ వెనుకకు వెళుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. నల్ల బంగారం అయినా బొగ్గును వెలికితీయ చేతకాక 49 శాతాన్ని కేంద్రానికి కట్టబెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. సింగరేణి కార్మికులకు 1000 కోట్ల లాభాలను పంచుతున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని కెసిఆర్ పేర్కొన్నారు. అదానికి అమ్ముడు పోయే మోడీ బిజెపి అని ఆ పార్టీకి ఓటేస్తే దేశాన్ని మోడీ అమ్ముకుంటాడని, మత చిచ్చులు పెట్టే బిజెపిని తెలంగాణలో అడుగుపెట్టనీయద్దని పిలుపునిచ్చారు. రైతులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని రైతుబంధు పేరు పెట్టి రైతులను ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రైతు బంధు పథకాన్ని బందు పెడదామన్న కాంగ్రెస్ ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ రాష్ట్రంలో దళారులు మొదలవుతారని దళారుల రాజ్యం రాకుండా ఉండాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండాలని, కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని కెసిఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో సూట్ కేసులు తెచ్చినోళ్ళు కావాలో లేక తెలంగాణ ఉద్యమకారుడు కావాలో బెల్లంపల్లి ప్రజలు గ్రహించుకోవాలని, దళిత బిడ్డ దుర్గం చిన్నయ్య గెలిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి చలో బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఆశీర్వాద సభలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, నడిపెల్లి దివాకర్ రావు, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్సీ వెంకట్రావు. కెంగర్ల మల్లయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు

(మొదటిపేజీ తరువాయి)




ప్రత్యేక పూజలు చేసి ఆయన తల్లి ఆశీర్వాదం తీసుకొని పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తొలి సెట్‌ను మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్ షాలోమ్‌కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ నామినేషన్ పత్రాలు అందజేసారు. ఆనంతరం పట్టణ కేంద్రంలోని అనభేరి విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి రెండవ సెట్‌ను సైతం దాఖలు చేసారు. అంబేద్కర్ చౌరస్తాలో పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు హుస్నాబాద్ శాసనసభ్యుడిగా నియోజకవర్గానికి ఏమి చేసారో చెప్పాలని అంబేద్కర్ సాక్షిగా సవాలు చేస్తున్నాని అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ఇంత వరకు పూర్తి చేయక పోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని కడతా అన్నడు.. ఇప్పుడేమో కాంగ్రెసోల్లు అడ్డం పడుతున్నారంటూ సాకులు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రాజెక్టులకు మేము అడ్డ పడితే పేదల ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడలేదన్నారు. గత ఎమ్మెల్యేలు దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డి, బొమ్మ వెంకన్న, ప్రవీణ్‌రెడ్డి హయంలోనే హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి కుటుంబ సంక్షేమానికి మాత్రమే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. అందుకే యావత్ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు వచ్చిన ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామాలకు వెళ్లిన తర్వాత గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి బూత్‌లో అధిక మెజార్టీ తీసుకు వచ్చిన కార్యకర్తలను సన్మానం చేసుకునే విధంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పైనే పోరాడుతుందన్నారు. ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే అన్నారు. ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి కుటుంబ సంక్షేమాన్ని మాత్రమే చూసుకుంటుందని ఆయన మండిపడ్డారు. యావతు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ అంటే ఎక్కడ ఉంటది అనే అడిగి పరిస్థితి వచ్చిందని శాసనసభలో ఏనాడు కూడా హుస్నాబాద్ పేరు వినపడలేదన్నారు. గతంలో నన్ను పార్లమెంట్‌కు పంపితే కరీంనగర్ పార్లమెంట్ అంటే ఎంత గౌరవం తీసుకువచ్చానో శాసనభ్యుడిని అయ్యాక హుస్నాబాద్ అంటే కూడా అంతే గౌరవం తీసుకువస్తానని చెప్పారు. ఎక్కడికైనా వెళ్లి మీరు హుస్నాబాద్ అంటే ఓహో మీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కదా అని గౌరవంగా ఉండేటట్టు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎక్కడికెళ్లిన హుస్నాబాద్ విద్య, రైతులు, పరిశ్రమలు, టూరిజం, వ్యవసాయం అన్ని రకాలుగా అవగాహన కలిగిన నాయకుడిగా రైతు బిడ్డగా విద్యార్థి బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, పున్న లావణ్య, భూక్య సరోజన, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# నీ ముక్కు నేలకు రాస్తావా..

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. రైతు బరోసా పథకం కింది 15 వేల రూపాయలు ప్రతి ఏటా ఇస్తామన్నారు. ధరణిని బంగాళ ఖాతంలో కలుపుతాం.. పట్టాదారులు ఎలా భూములు అమ్ముకుంటున్నారో పోడు భూములకు సైతం పహాణీలు ఇస్తామన్నారు. బ్యాంక్‌ల్లో లోన్ ఇచ్చే విధంగా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానమే ఆదివాసీ, లంబాడాలను, గిరిజనేతరులను కాపాడుకునేదన్నారు. ధరణిలో బరాబర్ బంగాళఖాతంలో కలిపేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. లంబాడాలు, ఆదివాసీలు రెండు కండ్లు అన్నారు. కేసీఆర్ అబద్ధాల కోరన్నారు. సీఎం మతి ఉండే మాట్లాడుతున్నావా? మందేసి మాట్లాడుతున్నావా? అని ప్రశ్నించారు. ధరణి ముసుగులో దందాలు చేస్తున్నారు అందుకే దాన్ని తీసేస్తాయన్నారు. కేటీఆర్, కేసిఆర్ కు చెప్పుతున్న కంప్యూటర్ తెచ్చింది రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయ భూముల వివరాలను కంప్యూటరీకరించింది కాంగ్రెస్ పార్టీ.. ధరణి స్థానంలో మంచి పోర్టల్ తీసుకొస్తామన్నారు.

**దొరల తెలంగాణ కావాలా?.. ప్రజల తెలంగాణ కావాలా?.**

**రంగారెడ్డి :** కాంగ్రెస్ సృష్టించే సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుండుపల్లిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ మాట్లాడుతూ, దొరల తెలంగాణ కావాలా?.. ప్రజల తెలంగాణ కావాలా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి రూ.4వేల పెన్షన్‌ఇస్తాం. తెలంగాణలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే' అంటూ ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ శంషాబాద్ మండలానికి చేసింది ఏమీ లేదని జాతీయస్థాయిలో శంషాబాద్‌కు పేరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. శంషాబాద్‌కు అంతర్జాతీయ విమానాశ్రయం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఔటర్ రింగ్‌రోడ్‌తో పాటు మెట్రో రైల్, సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చింది కాంగ్రెస్సేనన్నారు. జీవో 111 పేరుతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలను ప్రతిసారీ మోసం చేస్తూ ఎన్నికలను తెస్తున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి జీవో 111 ఎత్తివేస్తామంటూ గెలుస్తున్నారన్నారు. బడా నాయకులు ఫామ్ హౌస్లు, విల్లాలు కట్టుకుంటే జీవో 111 వర్తించదు. కానీ అదే పేదోడు చిన్న ఇల్లు కడితే మాత్రం 111 జీవో అడ్డు వస్తుందని రేవంత్ మండిపడ్డారు. 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్టు బీఆర్ఎస్ పార్టీ నిరూపిస్తే రాజేంద్రనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌తో పాటు తాను కూడా నామినేషన్ ఉపసంహరిస్తామని లేదంటే.. 8గంటల విద్యుత్ ఇస్తున్నారని నిరూపిస్తే శంషాబాద్ బస్టాండ్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాస్తావా అంటూ కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు.

## మీరు చూసింది ట్రైలర్ మాత్రమే..

(మొదటిపేజీ తరువాయి)

ఒక్క పౌరుడిగా ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తరవాత కేసీఆర్ను ఎంత మంది ఎన్ని మాటలు అన్నారో గుర్తు చేసుకోవాలన్నారు. పరిపాలన రాదు, కరెంట్ ఉండదు ఆంధ్ర వాళ్ళను వెల్లగొడతారు అని, గొడవలు జరుగుతాయి అని అన్నారని.. భూములు విలువ పడిపోతుంది అని కొంత మందికి అనుమానాలు, అపోహలు ఉండేవన్నారు. పరిశ్రమలకు టైం బౌండ్ పర్మిషన్స్ ఇస్తున్నారా అని ఆనాడు సీఎం కేసీఆర్ అధికారులను అడిగితే సరైన సమాధానం రాలేదని మంత్రి కేటీఆర్ చెప్పారు. రెండు రోజులు పాటు పవర్ హాలిడే ఉంటే కార్మికులు ఎలా బ్రతుకుతారు అని అన్నారని.. పవర్ సమస్య ఎంత తీవ్రంగా ఉండే తెలంగాణలో ఆనాడు అని మంత్రి గుర్తు చేశారు. 10 నిమిషాలు కరెంట్ పోతే ఇప్పుడు తట్టుకోలేపోతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం వచ్చారు, పాపం ఆయనకు కరెక్ట్ స్క్రిప్ట్ ఇవ్వలేదు, కర్ణాటకలో 5 గంటలు కరెంట్ ఇస్తున్నాం అంటే కింద ఉన్న వారు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం 3లక్షల 17 వేలు దాకా ఉందన్నారు. 2014కు ముందు నగర శివార్లలో 14 రోజులకు ఒక్కసారి నీరు వచ్చేవి.. ఇప్పుడు రోజూ వస్తున్నాయని మంత్రి చెప్పారు. మా ఆలోచనలు ఇంకా ఉన్నాయని 24 గంటలు నీళ్ల ఇవ్వాలి అనేది ఆలోచన ఉందన్నారు. మీరు చూసింది ట్రైలర్ మాత్రమే ఇంకా చాలా ఉందన్నారు మంత్రి కేటీఆర్. 2014కు ముందు భూములు ధరలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకి పరిశ్రమల వస్తున్నాయంటే స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్థిరత్వం లేకపోతే ముందుగా దెబ్బ తినేది పరిశ్రమలే అంటూ మంత్రి చెప్పారు. అదే వేరే వాళ్ళు వస్తే వాళ్ళు ఢిల్లీకి వెళ్లి వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి, వాళ్ళని ఒప్పించాలంటూ ఆయన స్పష్టం చేశారు. అవినీతి లేకుండా ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సాహం అందించిందని పారిశ్రామికవేత్తలకు ఆయన చెప్పారు.

## ఢిల్లీలోకి యాప్- ఆధారిత ట్యాక్సీలపై నిషేధం..

న్యూఢిల్లీ, నవంబర్ 8 : దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యాన్ని అదుపు చేసేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. నిన్న ఏయిర్ పొల్యూష్ప సుప్రీంకోర్టు విచారణ జరిపింది. కాలుష్యంపై హర్యానా, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. పంట వ్యర్థాల కాల్చివేతను ఎలాగైనా అడ్డుకోవాల్సిందే అని నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. దీంతో పాటే ఢిల్లీలో యాప్ బేస్డ్ క్యాబులపై నిషేధం విధించాలని ఆప్ ప్రభుత్వానికి సూచించింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు ఈ రోజు ఢిల్లీ రవాణా మంత్రి గోపాల్ రాయ్ అధికారులతో సమావేశమయ్యారు. ఇతర రాష్ట్రాల యాప్ ఆధారిత క్యాబ్లను ఢిల్లీలోకి నిషేధించారు. నిన్నటి విచారణలో సుప్రీంకోర్టు.. ఢిల్లీలో వివిధ రాష్ట్రాలకు రిజిస్ట్రేషన్లు కలిగిన యాప్ ఆధారిత ట్యాక్సీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని గుర్తించామని, ఒక్కొక్క ప్రయాణికుడు ఒక్కో క్యాబ్ లో వెల్లడాన్ని ప్రశ్నించింది. కాలుష్యాన్ని అదుపు చేయడానికి క్యాబ్లపై చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలెవరూ మోసపోవద్దని, బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో కరీంనగర్ అల్లాడుతున్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల్లోని పేదవర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. రెండోరోజు పాదయాత్రలో భాగంగా 6, 29, 30 పాతబజార్ శివాలయం నుండి కాపువాడ, మంగలివాడ, మారుతినగర్‌లో బండి సంజయ్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలను కలుస్తున్నానని, వాతావరణం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో, అంతకంటే రెట్టింపు వ్యతిరేకత కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థిపట్ల ఉందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ చూస్తోందని, డబ్బులను వెదజల్లుతోందన్నారు. బీఆర్ఎస్ నేతల అరాచకాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని, భూకబ్జాలు, డ్రగ్స్, గంజాయి, కమీషన్ల దందాతో కరీంనగర్‌ను సర్వనాశనం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కరీంనగర్‌ను కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని, ప్రజలంతా బీజేపీకి మద్దతిచ్చి గెలిపించాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అమ్ముడుపోతారని, కేసీఆరే స్వయంగా పైసలిచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని చూస్తున్నారని బండి వ్యాఖ్యానించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోవడం ఖాయమని తేలిపోయిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల్లోని పేద వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, పేద సామాజికవర్గానికి చెందిన నరేంద్రమోదీ ప్రధాని అయ్యారని, తెలంగాణలోని బీసీ పేద వ్యక్తి సీఎం అవుతారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో బీసీ వ్యతిరేక డీఎన్ఏ ఉందన్నారు. కేసీఆర్ సర్కార్‌లో బీసీల్లో ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరూ పదవులు పంచుకున్నారన్నారు. కెసిఆర్‌కు ఏ మాత్రం దళిత, బడుగు, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉన్నా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని సవాల్ విసిరారు.

## ఆరు గ్యారెంటీలే కాదు..

(మొదటిపేజీ తరువాయి)

చేతుల్లో హతమైనప్పటికీ దేశం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నాడని తెలిపారు. 6 గ్యారెంటీలకంటే నేను ఇంకో పథకం ఇస్తున్న అదే ప్రశాంతమైన ఖమ్మం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 9న ప్రమాణ స్వీకారం చేయబోతోందని తెలిపారు. మీరందరూ ఆ కార్యక్రమానికి అతిథులుగా రావాలని ఆహ్వానించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది జూలైలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావు ఈ ఏడాది సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలేరు అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే బిఆర్ఎస్ టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యేకే కేటాయించారు. దీంతో అసంతృప్తితో ఉన్న తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించింది. ఆ పార్టీ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసుల సోదాలు..



ఖమ్మం: మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో బుధవారం పోలీసులు సోదాలు చేశారు. ఖమ్మంలోని తుమ్మల నాగేశ్వరరావుకు చెందిన రెండు నివాసాల్లో పోలీసులు సోదాలు చేస్తున్నారు. పోలీసులతో పాటు ఈసీ అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. కాగా.. ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35 వేల నకిలీ ఓట్లు వేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మంత్రి అజయ్ ఆదే శాల మేరకు కలెక్టర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు బోగస్ ఓట్లను చేర్చారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల కు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తుమ్మల నాగేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు వచ్చిన రెండు రోజుల్లోనే శ్రీసిటీలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసులు సోదాలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తనతోపాటు కుటుంబ సభ్యుల ఇళ్లపైనా ఐటీ దాడులు జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది జూలైలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావు ఈ ఏడాది సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలేరు అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే బిఆర్ఎస్ టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యేకే కేటాయించారు. దీంతో అసంతృప్తితో ఉన్న తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించింది. ఆ పార్టీ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కేసీఆర్‌ను గద్దె దింపడమే నా లక్ష్యం

నల్గొండ, నవంబర్ 8 (మనం న్యూస్): 2018 ఎన్నికల్లో కమ్యూనిస్టుల పొత్తు వల్లే ఎమ్మెల్యేగా గెలిచానని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. చండూర్లో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్‌ను గద్దె దింపడం బీజేపీ పార్టీ మోడీ నాయకత్వంతో సాధ్యం అనే నమ్మకంతో పార్టీ మారానని ఈ సందర్భంగా చెప్పారు. బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను చేతిలో పెట్టుకొని లిక్కర్ కుంభకోణంలో కవితను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయన్నారు. తన లక్ష్యం కేసీఆర్ను గద్దె దింపడమేనని, అది బీజేపీతో సాధ్యం కాలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది, కేసీఆర్ గద్దె దింపడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తిరిగి సొంత పార్టీకి వచ్చానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టుల వల్లే బీఆర్ఎస్ గెలిచిందన్నారు. పేదల పార్టీ, ఆత్మగౌరవంతో పని చేసే నాయకులు కమ్యూనిస్టులు అంటూ పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో మీ లక్ష్యం బీజేపీ ఓటమి, రాజగోపాల్ రెడ్డి మీద శత్రుత్వం కాదని తెలిసిపోయిందని సీపీఐ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి
- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పూజల హరికృష్ణ



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధి: బిఆర్ఎస్ అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, వైఫల్యాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి రెండవ సెట్ నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. కాంగ్రెస్ శ్రేణులంతా గ్రామగ్రామాన ప్రచారం చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో నిరుద్యోగులు, ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఈర్యాలీని చూస్తే విజయం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత ఈ మూడు రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల ప్రజాధనం వృధా అయిందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే టిఎస్‌పిఎస్‌సి బోర్డు పేపర్లను రద్దు చేస్తే ప్రక్షాళన చేయాల్సిందిపోయి ప్రేక్షక పాత్ర వహించిందన్నారు. సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పైపై మెరుగులు తప్ప గ్రామాలలో అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. సిద్దిపేట ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యేగా భావించి ప్రచారంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్, మీసం నాగరాజు యాదవ్, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది



సిద్దిపేట అర్బన్, నవంబర్ 08, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో విద్యార్థులను, నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేసిందని సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి, నిరుద్యోగ ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని దళితుల,బిసిల భూములను పల్లె ప్రకృతివనాలు, రైల్వేలైన్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు ప్రాజెక్టుల నిర్మాణానికి తీసుకొని వారందరినీ నిర్వాసితులను చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి ఉన్న భూమిని కూడా గుంజుకుందన్నారు. సిద్దిపేటలో ప్రశ్నిస్తున్న వ్యక్తులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హరీష్‌రావు నియంత పాలనకు తెర లేపారన్నారు. అభివృద్ధి అంటే కోమటి చెరు అని చెప్పడం విడ్డూరమని, గ్రామాలలో ఉండే ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు వస్తేనే నిజమైన అభివృద్ధి అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు కారణమైన బిఆర్ఎస్ పార్టీని సిద్దిపేట అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భూమేశ్వర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, న్యాయవాదులు విజయ్, రాజ్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి

- మంత్రికి ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు
- ప్రజలతో మమేకమై, వారితో కలిసి భోజనం చేసిన మంత్రి



రాయపర్తి, నవంబర్ 8, మనం న్యూస్ : ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బిఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తిరిగి బిఅర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు.

# సీఎం కేసీఆర్ ఏకె 47 లాంటోడు

- గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్
- నేడు కేసీఆర్ నామినేషన్ నేపథ్యంలో హరీష్‌రావు పరిశీలన



సిద్దిపేట/గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ : గతంలో గజ్వేల్ గతుకులమయంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడంతో బతుకుల గజ్వేల్‌గా మారిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఐపిఎస్ మైదానం వద్ద హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వ్యవసాయ క్షేత్రం నుండి హెలీకాప్టర్‌లో గజ్వేల్ చేరుకుంటారన్నారు. అనంతరం గజ్వేల్ నుండి హెలీకాప్టర్‌లో



కామారెడ్డిలో కూడా నామినేషన్ వేసి అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రచార ముగింపు సభ ఈనెల 28వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కూడా ముగింపు సభను గజ్వేల్‌లో నిర్వహిస్తే అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు కూడా గజ్వేల్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ ప్రజలు కోలుకోనంత అభివృద్ధిని చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గజ్వేల్, ఇప్పటి గజ్వేల్‌కు చాలా తేడా ఉందన్నారు. దేశ, విదేశీ ప్రతినిధులు గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని మెచ్చుకుంటున్నారన్నారు. కోకాకోలా, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లురావడం వల్ల ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. ఎంతమంది డికెలు, పికెలు వచ్చినా ఏకె 7లాంటి కేసీఆర్‌ను ఏమీ చేయలేరన్నారు. తన జీవితాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణను తెచ్చారని, అది ఎవరితోటీ సాధ్యం కాదన్నారు. ఎంతమంది ఎన్ని కుతంత్రాలు చేసినా, ఈసారి బంపర్ మెజార్టీతో కేసీఆర్ గెలుస్తారన్నారు. పక్క జిల్లాల నుండి, నియోజకవర్గాల నుండి కిరాయి మనుషులను తెచ్చుకొని



షో చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే 25 వేల మంది దాకా ఉంటారన్నారు. మంచినీళ్ల కోసం ఎక్కడెక్కడికో తిరిగే వారని, నేడు మహిళలకు కష్టం కాకుండా ఇంటి ముదే నల్లా నీళ్లు వస్తున్నాయన్నారు. పండిన ప్రతి గింజలో కేసీఆర్ కనిపిస్తున్నాడన్నారు. కాళేశ్వరం జలాలతో పంటలన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులన్నీ తెలంగాణపై దాడి చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. తెలంగాణ ద్రోహులంతా రాష్ట్రంలో ఏకమవుతున్నారన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీ, పవన్ కళ్యాణ్ బీజేపి పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రజలందరికీ ఎలాంటి కష్టం లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు కూడా ప్రభుత్వాన్ని మార్చి కష్టాలను తెచ్చుకునే స్థితిలో లేరన్నారు. కర్ణాటక ప్రభుత్వం 5 గంటల కరెంటు అందిస్తుందని కర్ణాటక సీఎం చెప్పాడని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలని చెప్పి ఇప్పుడు మాట మార్చాడన్నారు. ఐదు గంటల కరెంటు కావాలన్నవారు కాంగ్రెస్‌కు, 24 గంటల కరెంటు కావాలనుకునే వారు బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారన్నారు. గజ్వేల్ అభివృద్ధిని చూసి ప్రతి ఒక్క నియోజకవర్గం మా దగ్గర కూడా సీఎం కేసీఆర్ పోటీ చేయాలనుకుంటున్నారన్నారు. ఇదంతా గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మడుపు భూంరెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా.. అధికారం మనదే

- మూడోసారి సీఎం కేసీఆరే
- కారు స్పీడుకు అడ్డేవరు
- ప్రజలు మరోసారి నన్ను ఆశీర్వదించాలి
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన వొడితల
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్







హుస్నాబాద్, నవంబర్ 8, (మనం న్యూస్): కేసీఆర్ చెప్పారంటే అది జరిగి తీరుతుంది..నేను చెప్పింది శిలాక్షరం. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. తండ్రి, తల్లి ఆశీస్సులు తీసుకొని పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసారు. ఆనంతరం మున్సిపాలిటీ నుండి గాంధీ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఐవోసి కార్యాలయానికి చేరుకొని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నిం ట్ అధికారి బెన్‌షాలోమ్‌కు అందజేసారు. ఆనంతరం వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసామని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, మోడల్ స్కూల్స్, పల్లె దవఖానాలు, హుస్నాబాద్ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే కాకుండా రెండు జాతీయ అవార్డులు కూడా తీసుకొచ్చామని ఆయన స్పష్టం చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాటికంటే చెప్పని వాటిని పది రేట్లు అమలు చేశామన్నారు. ప్రతి ఐదేళ్ళకోసారి ఎన్నికలు వస్తాయి టూరిస్టులు వచ్చి పోటీ చేస్తారు వారిలో ఎవరో ఒకరు గెలుస్తారు కాని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికల్లో పార్టీలు కాదు ప్రజలు గెలవాలన్నారు. కండ్ల ముందు అభివృద్ధి కనబడుతుంది నాడు హుస్నాబాద్ ఎట్ల ఉండే ఇప్పుడు హుస్నాబాద్ ఎట్ల ఉన్నదో ప్రజలు ఆలోచించాలన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి నాకు అవకాశమివ్వాలని ఆయన కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల మధ్య ఎల్లప్పుడూ నేను ఉంటానని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మరోసారి అవకాశమిచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరోకసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తర్వాత ప్రారంభించుకుందామని ఆయన తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ చైర్మన్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి

- రూరల్ మండలంలో పలు సంఘాలు ఏకగ్రీవం
- గంపగుత్తగా హరీష్‌రావుకే ఓట్లంటూ తీర్మానం





సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వంతో రాష్ట్రం ప్రగతిపథాన ముందుకు పోతుందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి, మాచాపూర్ గ్రామాలలో కుల సంఘాలు మంత్రి హరీష్‌రావుకు మద్దతుతెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్యలకు తీర్మాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు ఎన్నికలప్పుడు వచ్చే నాయకుడు కాదని, 24 గంటలు తమ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో, బీజేపి పాలిత ప్రాంతాల్లో ఏ ఒక్క సీఎం, పిఎం చేయని పథకాలను సీఎం కేసీఆర్ చేశారన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటిని కట్టించడమే కాకుండా రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టారన్నారు. గత ఎన్నికల్లో లక్షా 18 వేల మెజార్టీని హరీష్‌రావుకు ఇచ్చామని, ఈ సారి లక్షా 50 వేల భారీ మెజార్టీని అందివ్వాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడికీ రాని నిధులు సిద్దిపేటకు వస్తున్నాయంటే అది మనమిచ్చిన మెజార్టీయే అన్నారు. ఏ ఆపద వచ్చినా, ఎంత కష్టమొచ్చినా సాటి మనిషిగా మన వెంట ఉండి కష్టాన్ని తీర్చే నాయకుడు హరీష్‌రావు అన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా ఓట్లన్నీ ఒకేవైపు బిఆర్ఎస్ పార్టీకే రావాలన్నారు. ఒకప్పుడు హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలకు వెళ్లి పర్యాటక ప్రాంతాలను చూసేవారిమని, నేడు మన సిద్దిపేటకే వచ్చి చూసిపోతున్నారన్నారు. ఇదంతా హరీష్‌రావు చేసిన అభివృద్ధి అన్నారు. రానున్న రోజుల్లో సిద్దిపేట మరింత అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నా అది హరీష్‌రావుతో సాధ్యమన్నారు. ఏనాడూ గ్రామాలలోకి రాని నాయకులు ఈ ఎన్నికలప్పుడు వస్తారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మిట్టపల్లి ఎల్లవ్వ, పంజా భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణారావు, బాలయ్య, హరీష్‌రెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, చంద్రం పాల్గొన్నారు.

## యుగతులసి పార్టీ తరపున కమలాకర్‌రెడ్డి నామినేషన్

సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్ః ధర్మ రక్షణకు, గో సంరక్షణకు యుగ తులసి పార్టీ కట్టుబడి ఉందని సిద్దిపేట నియోజకవర్గ యుగ తులసి పార్టీ అభ్యర్థి బయ్యారం కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం యుగ తులసి పార్టీ తరుపున చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన బయ్యారం కమలాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థిగా యుగ తులసి పార్టీ తరుపున పోటీ చేస్తున్నట్లు ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరారు.




## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్, నాయకులు

పాలకుర్తి, నవంబరు 8, మనం న్యూస్ : దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణ మూర్తి గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ అధ్వర్యంలో సీతారాంపురం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ నిమ్మల గణేష్, గ్రామ మాజీ అధ్యక్షుడు దూడల రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆలకుంట్ల ప్రవీణ్, గుంటి భీమేష్, వన్నెకాల కుమార్, ఎలుకపెల్లి నాగరాజు, బోనాల సత్తయ్య, పైండ్ల అశోక్, పైండ్ల వీరయ్య, కూరాకుల ఎల్లయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపల్లి రవీందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి బస్వ జాంగిర్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకయ్య,గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, బస్వ సోమయ్య, రవీందర్, నరసయ్య,కందుల భాస్కర్, లడే నరేందర్, చీమల బీరయ్య, ఆలకుంట యాదయ్య, వన్నెకాల బాలరాజు, పెద్ది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దీవెన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ, నవంబర్ 8, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ప్రజా దీవెన పాదయాత్రలో భాగంగా జిడబ్ల్యుఎంసి 58వ డివిజన్‌లో బాలయ్య టెల్ వద్ద ప్రజాదీవెన యాత్ర ప్రారంభమై టిఎన్‌జిఓఎస్ కాలని, వాటర్ ట్యాంక్, మస్జిద్, ఇందిరానగర్, ఎస్‌సి కాలని, జీసస్ విగ్రహం, సెయింట్ పీటర్స్ చర్చి, వడ్డేపల్లి , తాళ్ళపల్లి, ఎస్‌సి కాలని, సియోను మందిరం, బిసి కాలని, ఐపిసి చర్చి నుండి సాగి రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది, ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివద్ధి పై లేదు. కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. మీరు ఒకసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉన్న గ్యాస్ ధర 400 వందలు ఉండే ఈ రోజు గ్యాస్ ధర మొన్నటి వరకు 12 వందలకు చేరుకుంది, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నాం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వం, ప్రజలారా మీరు ఒక సారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రజలకు సేవ చేసిందో అభివద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఈటల ఆర్థిక సహాయం

వీణవంక, నవంబర్ 08, (మనం న్యూస్): మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని బుడిగే జంగాల కాలనీకి చెందిన మీరాల లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయాన్ని బిజెపి నాయకులు హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ కు తెలుపగా తక్షణమే స్పందించి రూ.5000 లు ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ద్వారా కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, శ్రీను, నాని, పెద్దులు, తిరుపతి, సురేష్, శంకర్, శ్రీను, చంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి

- అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చిన కేసీఆర్ ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాడు
- కాంగ్రెస్ చేసిన అభివద్ధి పనులే ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తున్నాయి
- కలిసి పని చేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- రాబోయేది మన కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల, నవంబర్ 8, మనం న్యూస్ : పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ఊరూరు, వాడ వాడ ప్రతి తండా, తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్నారు. రేవూరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని, ప్రతి ఎకరాకి నీళ్ల వస్తాయి అని, రాష్ట్రంలో ప్రతి ఊరిలో అభివద్ధి జరుగుతుందని, నిధులు వస్తాయని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి వందల మంది విద్యార్థులు చనిపోయారని, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్నది ఎవరో ఒకసారి మీరు ఆలోచించండి అన్నారు. ఎంతోమంది ఉద్యమం చేస్తే తాను ఒక్కడినే ఉద్యమం చేసిన అని చెప్పిన కేసీఆర్ తర్వాత తెలంగాణను బాగు చేస్తానని చెప్పి తెలంగాణ ప్రజల బతుకులన్నీ బుగ్గిపాలు చేశారని మండిపడ్డారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే 2014 నుంచి ఈ టీఆర్ఎస్ పాలన ఎలా ఉందో మీరు ఒకసారి ఆలోచించండి అని అడిగారు. 2014 నుంచి ఇప్పటివరకు బంగారు తెలంగాణలో కేసీఆర్ మాటలు నమ్మి ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయని ప్రశ్నించారు. ఎంతమంది పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ లు, దళిత బందు, అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన ఒక మాట కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. మరోసారి కేసీఆర్ ఎత్తులకు మోసపోవద్దన్నారు. బంగారు తెలంగాణ రూ. 5 లక్షల కోట్ల అప్పులలో ఉందని, అలాంటి స్థితిలో ఉన్న రాష్ట్రం బంగారు తెలంగాణ అని ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ మాట తప్పి కుటుంబ పాలనకు తెరతీసాడన్నారు. ప్రచారంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి గారికి అండగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కర్ణాటక కాంగ్రెస్ అబ్జర్వర్ శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమురా రెడి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



పాలకుర్తి, నవంబర్ 08, మనం న్యూస్ : మండల కేంద్రంలోని పెదబాయి తండా గ్రామానికి చెందిన అధికార పార్టీ సర్పంచ్ వాంకుడోత్ సునీత రమేష్, మాజీ ఉపసర్పంచ్ వాంకుడోత్ అంజయ్య, యూత్ నాయకులు వాంకుడోత్ సురేష్ లు బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి, ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ అభిద్ధికి కలిసి వస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, లక్ష్మకాపల్లి గ్రామ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, మంగు నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాటోత్ రాము నాయక్, నర్సింహ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ఘన్పూర్‌లో ఎస్‌కె రాజు నామినేషన్

- అభివృద్ధి చేసిన వారిని ప్రజలు ఆదరిస్తారు
- టిడిపి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందింది




స్టేషన్ఘన్పూర్, నవంబర్ 8, మనం న్యూస్ : స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి ఎస్‌కె రాజు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివద్ధి జరిగిందని అనేక సంక్షేమ పథకాలను ఆనాడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టి ఉమ్మడి రాష్ట్రంలోనే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని అభివద్ధిలో ముందు వరుసలో ఉంచాడని వారు తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజలతో నాకు అనేక సంబంధాలు ఉన్నాయని ఈ నియోజకవర్గంలో పుట్టి పెరిగిన వాడిని అనేక ఇక్కడి గ్రామాలలో నాకు ఎటు వంటి ఇబ్బందులు ఉంటాయి, ప్రజలే ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారు, వారి కష్టసుఖాలు తెలిసిన వాడినని అందుకోసమే ఈ నియోజకవర్గంలో శాసనసభకు నామినేషన్ వేశానని ప్రజలు నన్ను ఆదరిస్తారని ఆయన అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన నేను గ్రామాలకు ప్రచారం వెళతానని కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలోనూ ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి ఇటువంటి అభివద్ధి చేయలేదని అవినీతికి పాల్పడ్డారని ప్రజలకు వివరిస్తానని అనేక నిత్యవసర వస్తువుల పైన ధరలు పెరిగాయి ఈ రోజు అమ్మబోతే అడివాయే, కొనబోతే కొరి వాయే, అన్నట్టుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు.


## అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి

- తెలంగాణ ఉద్యమకారుల ప్రజా సంఘాలు పిలుపు



కాటారం, నవంబర్ 8, మనం న్యూస్ : కాటారంలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ బుధవారం ఆయన మాట్లాడుతూ దేశములో మత తత్వం, రాష్ట్రంలో నియంతత్వం, రాజ్యమేలుతున్నాయి. ఈ రెండూ దేశానికి ప్రమాదకరమే ముఖ్యంగా, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాక్షల మేరకు, నీళ్లు, నిధులు, నియామకాలు, మావి మాకే దక్కాలంటే సమైక్యాంధ్ర నుండి తెలంగాణను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు 12,00 మంది విద్యార్థుల బలి దానాలతో సాధించుకోవడం జరిగింది. అదే విధంగా, ఉద్యమ పార్టీగా, ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అధ్యక్షుడిగా నియమించి, ఆ పార్టీ కి అండగా ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, ఐక్యంగా ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, ఇప్పుడు తన కుటుంబ పాలనలో నలుపేస్తూ, ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని, బిఆరెస్ పార్టీ గా మార్చి తెలంగాణ ప్రజల అస్తిత్వం మీద దెబ్బ కొట్టారు. అలాగే, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలన చేస్తూ ప్రజల హక్కులను కాల రాస్తూ ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ నియంతత్వ పరిపాలన కొనసాగిస్తున్నారు. అందులో బాగంగానే, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా, కోటి ఎకరాలకు నీళ్ల ఇచ్చి, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి 65,000 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో1,30,000 కోట్ల రూపాయలు వెచ్చించి, కాళేశ్వరం మేడిగడ్డ వద్ద నిర్మించడం జరిగింది. ఆ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద అద్భుతమైన ప్రాజెక్టుగా చెప్పుకొని, తనే ఇంజనీర్ గా పనిచేసి ఇసుక దిబ్బ మీద గాలిమేడలు కట్టినట్లు, నాసిరకం పనులు చేసి, 50,000 కోట్ల రూ కమీషన్లు దొబ్బి ప్రాజెక్టు కూలిపోయే విధంగా నిర్మాణం చేయడం నిధులు నీళ్ల పాలు, కమీషన్లు కల్వకుంట్ల కుటుంబం పాలు, అన్నట్లుగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, నెహ్రూ కాలంలో కట్టిన నాగార్జున సాగర్, సింగూర్, నెట్టెంపాడు, లాంటి ప్రాజెక్టులు ఇంతవరకు చెక్కు చెదరకుండా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం మేడిగడ్డ వద్ద కట్టిన ప్రాజెక్టు మాత్రం కట్టిన మూడు సంవత్సరాలకే పిల్లర్లు కుంగి కూలడానికి సిద్ధముగా ఉండడం అదేవిధంగా అన్నారం బ్యారేజీ కి బుంగలు పడడం కన్నెపల్లి పంప్ హౌస్ గోడ కూలి 5 బాహు బలి, మోటార్లు ధ్వంసం కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల తో కట్టిన ఈ ప్రాజెక్టు కూలిపోవడానికి కారణం మానవ తప్పిందంగా భావిస్తూ దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించి ప్రాజెక్టు కూలడానికి కారణమైన ముఖ్యమంత్రి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో పాల్గొనే అర్హత లేదని భావిస్తూ ఈ ఘటనకు కారణమైన బిఆరెస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, అదే విధంగా బిజెపి పార్టీ రాష్ట్రంలో కెసిఆర్ దోపిడిని వెనుక వేసుకోస్తూ కెసిఆర్ దోపిడిని అడ్డుకోవడంలో పూర్తిగా విఫలం చెందింది. బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ వాళ్ల జెండా రంగులు వేరైనా ఆ రెండు పార్టీలు ఒకటేనని ఆ రెండు పార్టీలకు రేపు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు కర్ణాటక సమ్మయ్య, కామెర గట్టయ్య, రత్నం కిరణ్ చల్ల గురుగల సంజీవ్, అక్కల బాపు, వావిలాల లక్ష్మణ్, ఈ శ్రీధర్, మండల యుగెందర్ గట్టయ్య లు ఉన్నారు.

## మార్పు కావాలి, కాంగ్రెస్ కావాలి అంటున్న ప్రజలు



నర్సంపేట, నవంబర్ 08, మనం న్యూస్ : నర్సంపేట నియోజవర్గంలో ఖానాపురం, నెక్కొండ మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజలు మాట్లాడుతూ మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అంటూ నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మా. దవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినామన్నారు. ఖానాపురం మండలంలో వేపచెట్టు తండా, కోమటిపల్లి తండా, రేవ తండా నుంచి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు చేరినామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బీద, మధ్య తరగతి కుటుంబాలు అభివద్ధి చెందుతాయని అందుకే మాధవన్న గెలవాలని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రాగానే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని, గిరిజనులందరికీ ఇందిరమ్మ ఇల్లు భరోసా పథకం కింద ఇంటి నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలను ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాటలకు మోసపోవద్దని మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని తెలియజేశారు. పాకాల సరస్సు కింద ఉన్న కాలువలను మరమ్మత్ చేయించి రైతులకు నిరందించేలా తోడ్పడుతానని అన్నారు. డిసెంబర్ 3 న కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారంటీల పథకాలను వంద రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. 30 వ తేదీన జరిగే ఎన్నికలలో చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీనే

- పరకాలలో రేవూరికి నర్సంపేట, వరంగల్ వెస్ట్‌లో పట్టిన గతే పడుతుంది
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



దామెర, నవంబర్ 8, మనం న్యూస్ : గత 60 ఎండ్లు నమ్మి అధికారం ఇస్తే తెలంగాణాను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీనేనని పరకాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని దామెర మండలం పసరగొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాలలో రేవూరికి నర్సంపేట, వరంగల్ వెస్ట్ లో పట్టిన గతే పడుతుందని అన్నారు. పరకాల ప్రజలను మోసం చేయాలని వచ్చిన రేవూరి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంకు భారాస ప్రభుత్వమే శ్రీరామరక్ష అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ఏం జరుగుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక నిశ్చితాభిప్రాయం లేకుండా ఒక సిద్ధాంతం లేకుండా రాష్ట్రనీకో నీతి పెట్టిందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీనే అయితే తెలంగాణలో ఎన్నికల్లో ప్రకటించిన హామీలు ఛత్తీస్‌గడ్, రాజస్తాన్ లో అమలు చేసి ఇక్కడ ఓట్లు అడగాలన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఎన్నికలు అయిపోగానే బయటపడటం కాంగ్రెస్ నైజమని అన్నారు. ఎన్నికలు రాగానే వచ్చే నాయకులను నమ్మకూడదని వారిని తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి హరికృష్ణ

- కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటి జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి



సాయినగర్ కాలనీ, నవంబర్ 8, మనం న్యూస్ : సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హరికష్ణ బుధవారం నామినేషన్ వేశారు. ముందుగా నామినేషన్ పత్రాలతో దేవాలయంలో పూజలు చేసిన అనంతరం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


## భారీ ర్యాలీతో నేడు నామినేషన్ వేయనున్న నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ, నవంబర్ 8, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి రేపు ఉదయం 9 గంటలకు హన్మకొండ వేయిస్తంభాల గుడి నుండి భారి ర్యాలితో బయలు దేరి డిఆర్‌డిఒ ఆఫీస్ లో నామినేషన్ దరఖాస్తు చేయనున్నారు. నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ఈ ర్యాలిలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, నగర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించాలని కోరారు.

## పల్లా గెలుపుతో జనగామ అభివృద్ధి

- సర్పంచ్ కమలాకర్ రెడ్డి



నర్మెట్ట, నవంబర్ 8, మన న్యూస్ : పల్లా గెలుపుతోనే జనగామ నియోజకవర్గం మరింత అభివద్ధి చెందుతుందని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ కమలాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన కెసిఆర్ పథకాలను లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరు కారు గుర్తుకే వేటు వేయాలని సూచించారు. ఇతర పార్టీల వారు కలబోటి మాటలు చెప్పి ఓటు వేయమని అడగడానికి వస్తారని వారిని నమ్మొద్దని కెసిఆర్‌ను నమ్మి మరొక్కసారి బీఆర్ఎస్ ని గెలిపించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నక్కల రవి, కొన్ని చంద్రయ్య, ప్రజ్ఞాపురం చంద్రయ్య, ప్రజ్ఞాపురం శ్రీను, ప్రజ్ఞాపురం యాదగిరి, కొండ బాలయ్య, 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మొగుళ్ళపల్లి, నవంబర్ 8, మనం న్యూస్ : మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట కుమార్, నడిగోటి రాములు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలసాని రాజేశ్వర రావు, నీల రాజు, బండారి కొమురయ్య, బండారి బిక్షపతి, ఓనపాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్

పర్వతగిరి, నవంబర్ 8, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచార పర్యటనలో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారు. సామాన్య ప్రజలకు రూ 200, బతుకమ్మ బోనాలతో స్వాగతం పలికిన మహిళలకు రూ 300 పంపిణీ చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులే చేప్తుండటం గమనార్హం ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఆశీర్వదించండి రెండింతల అభివృద్ధి చేస్తా

నర్సంపేట, నవంబర్ 08, మనం న్యూస్ : నర్సంపేట నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్ రెడ్డి నామినేషన్ వేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మరొకసారి నర్సంపేట ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ నిర్మాణం, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, పాకాల ప్రాజెక్ట్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ధాన్యమును నిల్వచేసే గోదాములు, మండలాలు కలుపుతూ హై లెవెల్ బ్రిడ్జిలు ఇలా రకరకాల శాఖలలో అభివద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. నర్సంపేట అభివద్ధి పనులలో కొన్ని పనులకు శంకుస్థాపన చేసి జీవోలు వచ్చి ఉన్నాయన్నారు.

ఆ పనులన్నీ జరగాలంటే ఎమ్మెల్యే గెలిపించి అభివద్ధి పనులను చేయించుకోవాలని అన్నారు. నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివద్ధి చేశాను ఆశీర్వదిస్తారని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటాను

- కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (మనం న్యూస్): అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు ఎప్పుడు, అందుబాటులో ఉంటానని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా. బుధవారం జీడిమెట్ల డివిజన్, శ్రీనివాస్ నగర్ లో కాలనీ వాసులతో సమావేశమై, ప్రచారం చేపట్టారు. రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇచ్చామని, ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కి తమ మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని కాలనీ ప్రజలు తెలిపారు. ఈ సందర్భగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. సర్వేలన్నీ కుత్బుల్లాపూర్‌లో బిజెపి గెలుస్తుందని చెప్తున్నాయని ఎన్నికలు అయ్యాక బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అందుబాటులో ఉండరని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని నేనేనని, ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,స్థానికనాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల మద్దతు బిఆర్ఎస్‌కే

- మక్సుద్ అలీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలందరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏపీ వివేకానందకు మద్దతుగా ఉన్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ నేత మహమ్మద్ మక్సుద్ అలీ అన్నారు. చింతల్ డివిజన్ రొడమెస్త్రి నగర్, ఏ అండ్ బిలలోని పలుబస్తీలలో స్థానిక నేతలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రజలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధికి బీఆర్ఎస్ ఏం చేసింది

- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
- బొక్క నర్సింహారెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): పేద ప్రజల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని దేవేందర్ నగర్ , రంగనాయకుల కాలనీలలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికు తమ సమస్యలను అందెల శ్రీరాములు దృష్టికి తీసుకువచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదు అని వాపోయారు. ఆయన మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాటి పరిష్కారికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. రిజిష్టేషన్లు కానీ ఇళ్లు 300 ఉన్నాయి వాటి అన్నింటికి రిజిస్టేషన్లు చేయించే బాధ్యత బీజేపీ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కాలనీలో 10వ తరగతి వరకు పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. పేలందరికి రేషన్ కార్డులు వచ్చేలా చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాల్ బీజేవైఎం అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్లు యాదగిరి, వేణు గౌడ్, నరేష్ యాదవ్ బీజేపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చైతన్యపురి డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్లో 4వ రోజు దుర్గామాత ఆశీస్సులు తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ పాదయాత్రను ప్రారంభించారు. చైతన్యపురి డివిజన్ ప్రెసిడెంట్ బండా సురేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భవాని నగర్ మారుతి నగర్ సాయి నగర్ మీదుగా శివాజీ విగ్రహం వరకు సాగిన పర్యటనలో ప్రజలకు పలకరిస్తూ, ఆరు గ్యారెంటీలను వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మధు యాష్కీ గౌడ్ అభ్యర్థించారు. చైతన్యపురివాసులు చైతన్యవంతులు ఖచ్చితంగా తమ ఓటును హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జులు మల్ రెడ్డి రామిరెడ్డి, జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్, యోగేశ్వర్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్స్, ముఖ్య నాయకులు, మహేష్ గౌడ్, వెంకటేష్ చారి, రమేష్ యాదవ్, యువజన నాయకులు చిన్న గౌడ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, నగదు రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలి

- అంతర్ రాష్ట్ర ఎస్పీలు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి







వికారాబాద్ జిల్లా, నవంబర్ 08, (మనం జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం, డబ్బులు తరలించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి కర్ణాటక రాష్ట్ర కలబురిగి కలెక్టర్ మరియు ఎస్పీలను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి కర్ణాటక రాష్ట్ర కలబురిగి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంగారెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట జిల్లాలలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 7 కర్ణాటక రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం, డబ్బులు తరలించకుండా సహకారం అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, గతంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో 7 చెక్పోస్టుల వద్ద ఎలాంటి అక్రమ తరలింపులు జరగకుండా పటిష్టమైన నిఘా చేపట్టి సహకరించడం జరిగిందని గుర్తు చేస్తూ, అదేవిధంగా ఈసారి తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కర్ణాటక బార్డర్ చెక్పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి మద్యం డబ్బులు గంజాయి తరలించకుండ కలబురిగి కలెక్టర్, ఎస్పీలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలబురిగి కలెక్టర్ మాట్లాడుతూ, తమ ప్రాంతం నుండి ఎలాంటి మద్యం, డబ్బు, గంజాయి తలంచకుండా చెక్ పోస్టల వద్ద 24 గంటల గట్టి నిఘా ఏర్పాటు చేసి కూబింగ్ నిర్వహించి సహకరించడం జరుగుతుందని అన్నారు.ఎపిక్ కార్డల పంపిణీపై పోస్టల్ అధికారులతో సమావేశంఅనంతరం జిల్లా ఎన్నికల అధికారి పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ నియోజక వర్గాలకు సంబంధించిన కొత్త ఓటరు గుర్తింపు కార్డులు 1.20 లక్షలు వేగవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈనెల 20 లోగా ఓటర్లు అందరికీ ఎపిక్ కార్డులు అందజేసేందుకు రెవెన్యూ అధికారుల సహకారంతో వేగవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో యంసిసి నోడల్ అధికారి కృష్ణన్, ఎక్స్పెండిచర్ మోడల్ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష

- అన్ని కులాలను అక్కున చేర్చుకున్న నాయకుడు కెసిఆర్: మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): అన్ని కులాల అక్కున చేర్చుకున్న మహా నాయకుడు, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ సహకరించాలి. మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వారు సంపాదించిన సంపాదనలో కొద్ది భాగం సమాజం కోసం వినియోగిస్తారు అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాలలాగానే ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేశారన్నారు. అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా సముచితమైన స్తానం కల్పించారన్నారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులు అడిగిన విధంగా తుక్కుగూడలో స్థలాన్ని ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. అగ్రవర్ణ పేదలకు గురుకులం ఏర్పాటు చేస్తాం అని అన్నారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరు గుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయ టానికి 280 కోట్ల తో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, వాసవి కాలనీ అధ్యక్షు డు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంక టేష్ గుప్తా, టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గు ప్తా, అమరవాది లక్ష్మీ నారాయణ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్తా, అన్నపూర్ణ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా, శరత్, మురిశెట్టి శ్రీనివాస్, జగిని రమేష్ గుప్తా, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్ గుప్త, పద్మరాము పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై భారీ సంఖ్యలో బీజేపీలో చేరిన యువకులు



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ శాసనసభ అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో డివిజన్ పరిధి నుంచి యువ నాయకులు జితేందర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి సహచరులు సుమారు 300 మంది యువకులు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారీ సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తెలంగాణ రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగరేయడానికి చాలామంది యువత ఎదురుచూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధిస్తుందని నమ్మకం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన యువ నాయకులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సైదులు



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసినటువంటి సీనియర్ జర్నలిస్ట్ అయినటువంటి కంఠం సైదులు ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు దీనికి రాష్ట్ర అధ్యక్షులు రూబీ స్టీవెన్ , జనరల్ సెక్రటరీ పిండిగా వెంకన్న, బీరెల్లి వెంక రెడ్డి, యుగంధర్ శర్మ తదితరులు నియామక పత్రాన్ని అందించారు హైదరాబాదులో ఎల్బీనగర్లో శ్రీకాంత్ ఆచారి ఉస్మానియాలో సిరిపురం యాదయ్యలు సజీవ దహనులయ్యారు వారిని స్మరించుకొని ఎంతగానో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు సకల జనుల సమ్మె మిలీనియం మార్చ్ ధర్నాలు నిరసన యాత్రలో వంటవార్పు సంసాదయాత్ర ఢిల్లీ యాత్ర జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేయడంలో ముందంజలో ఉండడం జరిగింది. ఢిల్లీలో ఏపీ భవన్ వద్ద ధర్నాలు చేయడంలో ముందంజలో ఉన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రులతో ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది అన్నారు రాస్తారోకోలు కళాకారులతో తెలంగాణ భావజాలంని వ్యక్తపరచడంలో వ్యాప్తి పొందించడంలో కళాకాల ప్రదర్శనలతో ప్రజలకు పగలనకా ప్రదర్శించడంలో ముందంజలో ఉండి చేయించారని స్థానికంగానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమాన్ని పెంపొందించడం కై లాసంలోని అన్ని ప్రాంతాలను పర్యటించడం జరిగింది వివిధ బందులో ప్రజలను చైతన్య పరుస్తూ రోడ్లపైన వివిధ వేదికల ద్వారా ప్రజలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించినటువంటి ఉద్యమ నేత కంఠం సైదులు అని చెప్పుకోవచ్చు స్థానిక ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉద్యమంలో ఉద్యమంలో భాగంగా ఉరూతలు ఊగే సమయంలో కాచం సత్యనారాయణ ,కెవి రంగారెడ్డి టీచర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## హస్తానికి బ్రహ్మరథం..!

- తాండూరు పట్టణంలో జోరుగా ప్రచారం
- పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి
- సంక్షేమ రాజ్యం తెస్తామని భరోసా



వికారాబాద్, నవంబర్ 08, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హస్తం పార్టీ ఫుల్ జోష్ మీద ఉంది. తాండూరు నియోజకవర్గంలోని మండలాలతో పాటు పట్టణంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తోంది. బుధవారం తాండూరు పట్టణంలో జరిగిన ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. పట్టణంలోని మల్ రెడ్డిపల్లి నుంచి ప్రచార యాత్ర ప్రారంభమయ్యింది. ఈ ప్రచార యాత్రలో పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని హస్తం ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. మనోహర్ రెడ్డి ఇస్త్రీ చేస్తూ. చిరు వ్యాపారులను, ముసలవ్వలను పలకరించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేసి తీరుతామన్నారు. నిరపేదల కోసం సంక్షేమ రాజ్య పాలన తెస్తామని భరోసా అందించారు. ఈ క్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రచార యాత్ర మందుకు సాగింది.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): మలక్ పెట్ నియోజకవర్గం ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గం ను అభివృద్ధి చేసి చూపిస్తానని మలక్ పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. బుధవారం భారీ ర్యాలీతో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పాతబస్తిని అభివృద్ధి చేయకుండా యువతకు ఉపాధి కల్పించకుండా మాయ మాటలు చెప్పి గెలుస్తున్నారని అని అన్నారు. ఇక్కడ గుండాగిరి ఎక్కువైపోయిందని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రశాంతమైన మలక్ పేట్‌ను తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. మలక్ పేట్‌లో ట్రాఫిక్, డ్రైనేజ్ ఇతర సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని షేక్ అక్బర్ అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ మలక్ పేట్‌లో విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. మలక్ పేట్ నియోజకవర్గ రూపు రేఖలు మార్చడానికి అభివృద్ధి చేయడానికి బరిలోకి దిగానని ప్రజలు ఆశీర్వదించాలని షేక్ అక్బర్ తెలిపారు.

## బీజేపీ అభ్యర్థి శ్రీశైలం గౌడ్‌కు మద్దతు తెలిపిన పద్మశాలి సేవా సంఘం




కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ పద్మశాలి సేవా సంఘం నాయకులు, సభ్యులు బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌ను బుధవారం, బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావిస్తూ, తమ మద్దతు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం నాయకులు బి శ్రీనివాస్, నారా వెంకటేశం, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్, ఏ శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మినారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ పాదయాత్ర



ఎల్బీనగర్, నవంబర్ 08, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఉదయం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకులు గుట్ట మరియు సీతారామ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, హయత్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి సామ రంగారెడ్డిని గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు.

# బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

- అవినీతి అక్రమార్కుల రాజ్యంగా గులాబీ పార్టీ మారింది
- దొరల పాలనకు చరమగీతం పాడేందుకు బహుజనులు నడుం బిగించారు
- నామినేషన్ పత్రాలను పెద్దమ్మ తల్లి, ముస్లీం, క్రైస్తవ ప్రార్థనలతో ఆశీర్వాదం
- జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లమీదుగా 500 మందితో భారీ ర్యాలీ
- బహుజన సమాజ్ పార్టీ తరుపు నామినేషన్‌ను దాఖలు చేసినః వట్టె జానయ్య

సూర్యాపేట, నవంబర్ 08, (మనం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీకి మరో ముప్పై రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలతో సర్వమత ప్రార్థనలు చేశారు. అంతకు ముందు గాంధీ నగర్‌లోని పెద్దమ్మ తల్లి వద్ద వేద పండితులతో అమ్మవారి ముందు నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వ





హించారు. ప్రధాన కూడళ్లలో గల తెలంగాణ తల్లి, జ్యోతిరావ్‌పులే, మహత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలివెళ్లి బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎలక్షన్ అధికారిని కలిసి నామినేషన్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా సూర్యాపేట నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు యదేచ్ఛంగా కొనసాగుతున్నాయని పేట సంపదను దోచుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి బహుజనులను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు మరమ్మత్తుల పేరుతో నాలున్నర సంవత్సరాలు వ్యాపారం చేసుకునే వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకపోవడంతో చిన్న కుటుంబాలు రోడ్డునపడ్డాయని తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి పాలనలో ఆర్యవైశ్య వ్యాపారులకు ఇష్టమొచ్చినట్లుగా పన్నులను విధించి కట్టకుంటే ఇండ్లకు తాళాలు చేసిన సందర్భాలు ఉన్నాయని, బిఎస్పీ పార్టీ గెలిస్తే వీటన్నింటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యలయాలలో నూతనంగా ఏర్పాటు అయిన కాంట్రాక్ట్ ఉద్యోగాలను అమ్ముకుని కోట్లలో డబ్బును సంపాధించారని ఆరోపించారు. 46 జీవో ద్వారా నిరుద్యోగుల పొట్టగొట్టి, ఆంధ్రవారికి మేలు చేసేవిదంగా చూస్తున్నారన్నారు. గ్రూపు పరీక్షలు రద్దు చేయడంతో విద్యార్థులు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే ప్రేమ పేరుతో మరణించారని ఆరోపించడం సిగ్గు చేటని అన్నారు. నావైపు నిలబడ్డ ఎంతో మంది ప్రజాప్రతినిధులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, అయిన నచ్చిన పార్టీలో ఉన్న బహుజన బిడ్డలంతా తనకే మద్దతు తెలుపుతున్నారని ఆశాభావం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తను గెలిస్తే



కృషి చేస్తానని మౌళిక వసతులను శాస్వతంగా పరిష్కరిస్తానని, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండ బీమయ్య గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ వట్టె రేణుక, కౌన్సిలర్ గండూరి పావని, పట్టణ అధ్యక్షుడు కృపాకర్, నాయకులు లింగానాయక్, గండూరి రాదిక రమేష్, భూక్యా కాంత, మల్లయ్య, కవిత, శ్రీను, ఇందిర, మల్లయ్య యాదవ్, శ్రీనివాస్, లింగస్వామి, నాగేశ్వర్రావు, ఉమ, శ్రీనివాస్, పద్మ వెంకన్న, సుమన్, చాంద్ పాషా, మీర్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

### బిఎస్పీలో చేరిన గౌడ సంఘం అధ్యక్షుడు

పట్టణానికి చెందిన అనంతుల శ్రీనివాస్‌గౌడ్ బుధవారం బిఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బహుజనుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న బిఎస్పీ పార్టీకి గౌడ కులస్థుల మద్దతు ఎప్పటికి ఉంటుందని తెలిపారు. చేరిన వారిలో లలిత, అంజయ్య, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

### నామ ప్రవీణ్‌కు నివాళులు అర్పించిన వట్టె

ఇటివల సూర్యాపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నామ ప్రవీణ్ గుండెపోటుతో మరణించడంతో బుధవారం స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాలులో మృతుని దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనతరం నిమ్మికల్ గ్రామానికి చెందిన బెల్లంకొండ రామచంద్రు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు.

## కేసిఆర్‌తోనే సంక్షేమం సాధ్యం



సూర్యాపేట, నవంబర్ 08, (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రంలో మహిళలు తాగునీళ్ల కోసం మైళ్ల దూరం నడిచివెళ్లేవారని, రైతులకు సాగు నీరు, విద్యుత్ కోసం అరిగోస పడ్డారని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. బుధవారం పట్టణంలో 4వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసిఆర్ రాకతో ప్రజల త్రాగు, సాగు నీరు, కరెంట్ కోసం అరిగోస పడ్డారని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయిందని 24 గం. విద్యుత్, స్వచ్ఛమైన త్రాగు నీరు, నిరంతరం రైతు సాగుకు నీరు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు. పార్టీకోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా జగదీష్‌రెడ్డికి ఎవరితో విద్వేషాలు లేవని, సమిష్టి కృషితో బిఆర్ఎస్‌ను బలోపేతం చేద్దామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దోపిడిదారులపాలు చేయవద్దని, అణగారిన వర్గాల అభ్యున్నతికి సిఎం కేసిఆర్ తోనే సాధ్యమన్నారు. మరోకసారి అధికారంలోకి వస్తే ప్రతి రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, వంటగ్యాస్ రూ. 400లకే ఇస్తామని హామి ఇచ్చారు.

### కాంగ్రెస్, బిజెపిలను వీడీ బిఆర్ఎస్‌లోకి

సూర్యాపేట అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేసిన మంత్రి జగదీష్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు ప్రతి ఒక్కరు వలస బాటబట్టారని మంత్రి వ్యక్తిగత సహాయకులు, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి మద్దతు తెలుపుతున్నామని కాంగ్రెస్, బిజెపిలను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంక్షేమానికే మా మద్దతని ముక్తకంఠంతో పలికారు. పార్టీలో చేరిన వారిలో బూర రాములు, సతీష్, నరసింహ, రవి, నాగయ్య, కార్తిక్, రాజు, చంటి, మహేంద్ర, చంద్రయ్య, ఉప్పల ఆనంద్ ఉన్నారు.

## బండపల్లిలో బిజెపిలోకి చేరిక

తిరుమలగిరి, నవంబర్ 08, (మనం న్యూస్): మండల పరిధిలోని బండ పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు బాజాపా అభ్యర్థి కడియం రామచంద్రయ సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి పద్మ, నర్సింహచారి, ఎల్లయ్య, ఖాదర్, లింగయ్య, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మూర్ఛవ్యాధితో వ్యక్తి మృతి



తిరుమలగిరి, నవంబర్ 08, (మనం న్యూస్): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం మూర్ఛరావడంతో వ్యక్తి మృతి చెందారు. విషయంలోకి వెళితే నకిరేకల్ మండలం నోముల గ్రామానికిచెందిన ఎస్కే షబ్బీర్(35) మూర్ఛవ్యాదితో మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు చిత్తుకాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు ఎరుకుని జీవనం సాగిస్తున్నాడు. మార్కెట్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్‌లోకి చేరిక



తిరుమలగిరి, నవంబర్ 08, (మనం న్యూస్): మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఘరు వాపాస్ కార్యక్రమంలో భాగంగా హస్తం పార్టీ నుండి ఇటివలే బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 14 వ వార్డు కౌన్సిలర్ పత్తే పురం సుమలతసుధాకర్ దంపతులు తిరిగిబుధవారం కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు నరేష్ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భాస్కర్, విశ్వేశ్వర్, రాకేష్, రషీద్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుకాణాలపై దాడులు

- 18కేసులు నమోదు, 1బైక్‌లు స్వాధీనం

హుజూర్‌నగర్, నవంబర్ 08, (మనం న్యూస్): నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యాపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 45బీర్లు, 182లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 18గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, 1బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన కాసాని ఆరవింద్ మోటర్ సైకిళ్‌పై తరలిస్తున్న 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా కప్పలకుంట కు చెందిన లావురి వెంకటేశ్వర్లు, రామాపురంకు చెందిన గూడె రవి, మఠంపల్లికి చెందిన బీరెల్లి అంజిరెడ్డి, హుజూర్‌నగర్‌కు చెందిన సింగీతం వెంకట్రామిరెడ్డి, మట్టపల్లికి చెందిన దేగల అశోక్, జాన్‌పహాడ్‌కు చెందిన నాగేశ్వర్‌రావులపై కేసులు నమోదు చేయడం జరిగింది. లాలితండాకు చెందిన బాణోత్ రమేష్, కృష్ణ పొలం 1000 లీటర్ల బెల్లంవాష్ ను ధ్వసం చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్ రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్ రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణి, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, డీటీఫ్ సిబ్బంది ఉన్నారు.

# వీడిన మహిళ హత్యకేసు మిస్టరీ

సూర్యాపేట, నవంబర్ 08, (మనం న్యూస్): ఈనెల 5వ తేదిన పట్టణంలోని సీతారాంపురం కాలనికి చెందిన స్వరూపరాణి హత్యకు గురైన విషయం తెలిసిందే. కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన పట్టణ పోలీస్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చుట్టుపక్కన వారిని విచారించి నేరస్తుని గుర్తించి హత్య కేసు మిస్టరి చేదించారు. ఈహత్యకు సంబంధించి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, డీఎస్పీ నాగభూషణం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనుములపురి రాజ్‌కుమార్ తండ్రి రాములు(60), వృత్తి వ్యవసాయం, గ్రామం. అనాజిపురం, మండలం పెన్‌పహాడ్ 10సంవత్సరాల క్రితం తన సొంత చెల్లి మృతురాలు అనుములపురి స్వరూపరాణి వద్ద తన దండ్రి పేరు మీద గల 300గ.జల ప్లాట్ కాగితాలు కుదాపెట్టి రూ. 50వేల రూపాయలు అప్పులగా తీసుకున్నారు. గత 6నెలల నుండి తీసుకున్న అప్పును తిరిగి ఇస్తానని తన చెల్లి స్వరూపరాణికి చెప్పి ప్లాట్‌కు సంబంధించిన కాగితాలు తిరిగి ఇవ్వమని కొరగా మృతురాలు స్వరూపరాణి కాగితాలు లేవు ఏమిలేవని బుకాయించి ఇది తండ్రి సంపాదించిన ఆస్తి ఇందులో నాకు కూడా సమాన హక్కు ఉంది అంటూ రాజ్‌కుమార్‌కు చెప్పింది. మీకు ఇచ్చిన డబ్బులకు వడ్డి లెక్క కడితే తనక పెట్టిన మీప్లాట్‌కి లెక్క సరిపోతుందని ఇంకా నీకు ప్లాట్ ఎక్కడిదని ఎవ్వరికి చెప్పుకుంటావో



చెప్పుకో ప్లాట్ కాగితాలు ఇవ్వనంటూ తెలపడంతో కొపం పెంచుకున్న నేరస్తుడు రాజ్‌కుమార్ లాభం లేదని తన చెల్లి స్వరూపరాణిని చంపి ప్లాట్ కాగితాలను మృతురాలి మెడలో ఉన్న బంగారంను దొంగలించుకోవాలని నిర్ణయించుకోని ఈనెల 5వ తేది సాయంత్రం మృతురాలు స్వరూప నివాసనికి వెళ్లి ఆమె ఒంటరిగా ఉన్నది చూసి ఇనుప బద్దెతో తలపై విచక్షణరహితంగా కొట్టి మెడ మిద ఉన్న పుస్తెలా తాడును తీసుకొని అక్కడే ఉన్న దుస్తువులకు నింపు అంటించి మృతురాలి మొఖం మీద పడవేసి పారిపోయాడు. కేసును చకాచక్యంగా చెదించిన పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేంద్రనాధ్, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ, కర్ణాకర్, సైదులు, సిబ్బంది ఆనంద్, సైదులు, మధులను ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.

# హుజూర్‌నగర్‌లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే

- బీఆర్ఎస్‌లో ఆగని చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్/చింతలపాలెం, నవంబర్ 08, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి మళ్ళీ తనని గెలిపిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మాజీ టీడీపీ నల్గొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్, గోవిందపురం కాలనీకి చెందిన గింగిరెడ్డుల కుటుంబాలు బుధవారం వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహమీని నెరవేర్చానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గరిడేపల్లి/చింతలపాలెంలో మండల పరిధిలోని విజినేపల్లి గ్రామానికి చెందిన 10కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం నియోజకవర్గ గంగిరెద్దు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని కులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

- సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్



పాలకీడు, నవంబర్ 08, (మనం న్యూస్): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. పాలకీడు మండల కేంద్రంలో ముశం నరిసింహ అధ్యక్షతన సీపీఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని అందుకుని పేదల పక్షాన బహుజనుల పక్షాన మహిళల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్న సీపీఎం పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ వేస్తున్నారని, కావున సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2018ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలను మోసగించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సీపీఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, ఏసురత్నం, వీరభద్రం, రమేష్ పాల్గొన్నారు.

## జిల్లాలో 24 నామినేషన్‌లు దాఖలు



సూర్యాపేట, నవంబర్ 08, (మనం ప్రతినిధి): సూర్యాపేట జిల్లాలో బుధవారం 4 నియోజకవర్గాలకు సంబంధించి 24 నామినేషన్‌లు స్వీకరించామని కలెక్టర్ ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఈ సందర్భంగా హుజుర్‌నగర్ నుండి ఆరెండ్ల జ్యోతి ధర్మసమాజ్ పా ర్టీ, పిల్లలమర్రి లావాణ్య పిరమిడ్ పార్టీ ఆఫ్‌ఇండియ, గంగిరెడ్డి కోటిరె డ్డి, ఉపేందర్, తండుజాజుల శ్రీకాంత్‌లు ఇండిపెండెంట్‌లుగా 3, చ ల్ల శ్రీలత భారతీయజనతా పార్టీ నుండి, కోదాడ సంబంధించి బిఆర్ ఎస్ పార్టీ బొల్లం మల్లయ్య యాదవ్, కొల్లు లక్ష్మి నారాయణరావు, షేక్ మస్తాన్ ఇండిపెండెంట్‌లుగా, పిల్లుట్ల శ్రీనివాస్ బిఎస్పీ, సంపంగి ఆశోక్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా, పచ్చిపాల రామకృష్ణ, చక్కరాల లింగయ్య ఇండిపెండెంట్‌లుగా, సూర్యాపేట నుండి వట్టె జానయ్య బి ఎస్పీ, బండారు నాగరాజు కార్మిక యువ చైతన్య సమితి, ఆర్రురి వెం కటేశ్వర్లు ఇండిపెండెట్, వరికుప్పల వెంకన్న ఎంసిపిఐ, చెరుకు కిరణ్ కూమార్ ధర్మసమాజ్‌పార్టీ, మారం వెంకట్‌రెడ్డి ఇండిపెండెంట్, మచ్చ వీర కూమారి ధర్మసమాజ్ పార్టీలతో పాటు, తుంగతుర్తి నుండి జవ హార్ కొమ్ము ఇండిపెండెంట్ బైగరి అనంతయ్య యువతులసి పార్టీ, కొంగరి మల్లయ్య ఇండిపెండెంట్‌తో కలిసి నామినేషన్‌లను అభ్యర్థులను స్వీకరించడం జరిగిందని పేర్కోన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



హుజూర్‌నగర్, నవంబర్ 08, (మనం న్యూస్): పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డినీ గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, బాచిమంచి గిరిబాబు, కోలపూడి యోహాన్, యడ్ల విజయ్, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, మదిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వర్‌రావు, బచ్చు రామారావు, వేముల వరలక్ష్మినాగరాజు, సులువ చంద్రశేఖర్, జడ శ్రీనివాస్, పులిచింతల సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి, కంచర్ల ఆరవింద్‌రెడ్డి, దుగ్గి గుర్వమ్మ,దగ్గుపాటి బాబురావు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

- గరిడేపల్లి మండలంలో పిల్లుట్ల రఘు ప్రచారం
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



గరిడేపల్లి, నవంబర్ 08, (మనం న్యూస్): ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం, వెంకట్రాంపురం, రామలక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో సింహం గుర్తుపై ఓటు వేయాలని ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



నడిగుడెం, నవంబర్ 08, (మనం న్యూస్): ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన నడిగుడెం గ్రామానికి చెందిన చిలుకురి శ్రీని వాస్ చారి మృతి చెందారు. నిరుపేద కుటుంబమైన శ్రీనివాస్ చారి కుటుంబసభ్యులకు మండల ఉద్యోగుల తరుపున రూ. 19వేలను ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం నిరంజన్ రెడ్డి, చారి, శ్రీనివాస్, అక్షప తి, తదితరులుపాల్గొన్నారు.

## కరుడు గట్టిన కామ్రేడ్లు కాంగ్రెస్‌లో చేరిక




భద్రాచలం, నవంబర్ 9, (మనం న్యూస్): సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీలు సమీపిస్తున్న తరుణంలో భద్రాద్రి నియోజకవర్గంలో అనూహ్య పరిణామాలు చేసుకుంటున్నాయి. వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలంతా కండువాలు మారుస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా భద్రాచల పట్టణానికి చెందిన కరుడుగట్టిన కమ్యూనిస్టు నేతగా పేరొందిన తమ్మల్ల వెంకటేశ్వరరావు (టి.వీ )తో పాటుగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఐ తరపున గతంలో ఎంపీగా పోటీ చేసిన కుంజా శ్రీను, బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి గుండు ప్రదీప్ దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాచల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సదరు నాయకులను ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు దుమ్ముగూడెం మండలం నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సిపిఐ కౌన్సిలర్లు




భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 8, (మనంప్రతినిధి): సిపిఐకి చెందిన కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. సిపిఐ కౌన్సిలర్లకు బిఆర్ఎస్ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సిద్ధాంతా లు, కెసిఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వనమా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, తెలంగాణ రథసారధిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం యావత్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు నచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లుగా వారు ప్రకటించారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనులు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చే వారి నాయకత్వంలో పని చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, వారి గెలుపు కోసం శక్తి వంచన లే కుండా శ్రమిస్తామని వారి సారధ్యంలో కొత్తగూడెంలో మా వార్డుల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి ,కౌన్సిలర్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాసరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బో యిన విజయ్ కుమార్, 18 వ వార్డు కౌన్సిలర్ పి. సత్యనారాయణ చారి, 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, 30 వ వార్డు కౌన్సిలర్ నేరేళ్ల సమైక్య మరియు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మా జీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఐటియుసి పట్టణ కన్వీనర్ పిడుగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పాలనను అంతం చేద్దాం

- కొత్తగూడెంలో ప్రజాపాలన తెచ్చుకుందాం
- సిపిఐ అభ్యర్థి కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 8, (మనం ప్రతినిధి): కొత్తగూడెంలో అరా చకాలు, ఆత్మహత్యలతో కూడిన రాక్షస పాలనను అంతం చేద్దామని సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరా వు అన్నారు.



కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకి కొడవలి గు ర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేష న్ సందర్భంగా లక్ష్మీ దేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూకొత్తగూడెం ని యోజకవర్గం ప్రజలు స్వే చ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్ధంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమేఅని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలనుదోచుకుతింటు న్నారని ఆరో పించారు. తెలంగాణ సాధన కోసం సిపిఐ బహుము ఖపోరాటాలు నిర్వహించిన సంగ తి ప్రజలకు విధితమే అన్నారు. పాదయాత్ర చేశామని, ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష సైతం చేసినట్లు ఆయన గుర్తు చే శారు. పోరాడిసాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ పాలన యువత ఉసురు తీసుకుందని, పేపర్ లీకేజీవ్యవహారంతో యువత జీవితాల తో చెలగాటం ఆడారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికో ఉద్యోగం సంగతి దేవుడికెరుకని, ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వ లేని దయనీయస్థితిలో తెలంగాణ ఉందన్నారు. కోట్లు ఖర్చు పెట్టి కాళే శ్వరం నిర్మిస్తే క్రుంగిపోయిందన్నారు.తెలంగాణలో నిర్బంధ పాలన కొనసాగుతోందని, ఈ అవినీతి అరాచక పాలన అంతంకోస మే కాం గ్రెస్, సిపిఐ పోటీ చేయాలని భావించాయని దీనికి టిజేఎ స్ కూడా మద్దతుపలకడం గర్వకారణం అన్నారు. కొత్తగూడెం ని యోజకవర్గం లో సిపిఎం సైతం తననుబలపరుస్తోందని తెలిపారు. ఒప్పందానికి క ట్టుబడి కాంగ్రెస్ సిపిఐ అభ్యర్థులను అఖండమెజారిటీతో గెలిపించాలని కూనంనేని కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాము లు, పోటుప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులుజనుమాల నగేష్, మల్లెల రామనాధం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.

# కూనంనేని నామినేషన్‌కు తరలివచ్చిన జనం

- మార్కెట్ యార్డ్ నుండి భారీ ప్రదర్శన
- ప్రదర్శన అగ్రభాగాన నారాయణ, పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 8, (మనం ప్రతినిధి): సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నామినేషన్నుపురస్కరించుకుని బుధవారం కొత్తగూడెం పట్టణానికి జిల్లా నలు మూలల నుండిప్రజలుభారీగా తరలివచ్చారు. ఎర్రచీరలు, ఎర్ర చొక్కాలు ధరించి లక్ష్మీదేవిపల్లి మార్కెట్‌యార్డుకు తరలివచ్చారు. గిరిజనులు, గని కార్మికులు, పట్టణంలోని పలు వర్గాలకు చెందినకార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మార్కెట్ యార్డు నుండి ప్రారంభమైనప్రదర్శన ముర్రెడు బ్రిడ్జి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకుసాగింది. డప్పు దళాల చప్పుల్లు, నృత్యాల నడుమ ప్రదర్శన కొత్తగూడెం పట్టణ ప్రజలనుఆకర్షింపజేసే విధంగా ఉంది. ప్రదర్శన అగ్రభాగాని సిపిఐ జాతీయ కార్యదర్శి కెనారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎమ్మెల్యేఅభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఐనాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కెసాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్,కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్,మల్లెల రామనాధం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ను ఓడిద్దాం: పొంగులేటి

కామ్రేడ్ల తోకలిసి పనిచేయడం చాలాఆనందంగా ఉందని, అందరం కలిసి బిఆర్ఎస్ ను ఓడించి లంగాణకు విముక్తి కలిగించాలని కాంగ్రెస్



ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుంట్లకుటుంబ అరాచకాలకు చరమగీతం పాడాలన్నారు. అందుకు నవంబర్ 30న జరిగేఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేసిఆర్ చాలా తెలివైనవాడని, ఆయన మాటలకు తెలంగాణ ప్రజలు మోసపోవద్దని పొంగులేటి ప్రజలకుఉద్దేశించారు.

## ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటు హక్కు

- అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఖమ్మం, నవంబర్ 8, (మనం బ్యూరో): భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాధమిక హక్కు ఓటు హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఐటి హబ్‌లో జరిగిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని, ఐటి ఉద్యోగులకు ఓటు ప్రాధాన్యత, సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో, వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత అని, ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా, వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, ఇరుగు పొరుగు, స్నేహితులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ,



న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఐటి ఉద్యోగులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఐటి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, అరాచక, పోలీస్ రాజ్యం నడుస్తోంది

- రోడ్‌షోలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం, నవంబర్ 8, (మనం బ్యూరో): అటు రాష్ట్రంలో ఇటు ఖమ్మం నగరంలో అవినీతి, అరాచక, పోలీసు రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 23, 24, 26 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ అక్రమ సంపాదన కోసం భూ కబ్జాలు, బెదిరింపులు, మట్టి గుట్టలు, ఇసుక మాఫియా నుండి మొదలు చివరకు చిన్న పిల్లల భవిష్యత్తును ఆగం చేసే గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటి మాఫియాను కూడా ప్రోత్సాహించే దుర్మార్గపు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అందుకే అలాంటి ప్రజా ప్రతినిధులు, పార్టీలు మనకొద్దని, భూబకాసురులను, అవినీతి పరులను, డ్రగ్స్ మాఫియాను అంతమొందించి, అభివృద్ధి, సంక్షేమ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కార్పొరేటర్ కమర్తపు మురళి, వడ్డెబోయిన నరసింహారావు, వడ్డేబోయిన శ్రీనివాసరావు, కాలంగి కనకరాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

### దివ్యాంగుల, ఎస్‌సిల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తుమ్మల

స్థానిక యస్సార్ కన్వెన్షన్ సెంటర్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగిన దివ్యాంగుల, ఎస్సీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులు అంటే ఆత్మ గౌరవంతో, ఆత్మ విశ్వాసంతో బ్రతికే వాళ్ళని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాళ్ళ గౌరవానికి లోటు లేకుండా చూస్తామని అన్నారు. అదే విధంగా దివ్యాంగులకు, ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల కోటాను ఖచ్చితంగా అమలు చేస్తామని, వికలాంగులకు రావాల్సిన పెన్షన్ పెంచుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశం పెట్టిన ఎన్నికల మేనిపెస్టోలోని అరు గ్యారెంటీ స్కీములను దివ్యాంగులకు వర్తించేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధా కిషోర్,చోటా బాబా, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు ముత్తినేని వీరయ్య, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు కుంచం వుప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, రెంటాల ప్రసాద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఓటింగ్‌కు కృషి చేయాలి

ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్): ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఓటింగ్ కు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులకు ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ లపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ లపై అవగాహన పొందాలన్నారు. ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులు, రైతుల సంబంధికులు, లోడింగ్ హమాలీల ఓటు ఎక్కడ ఉంది ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో పరిశీలించి, వారికి వివరించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురికాకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల అక్రమాలకు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనల సంబంధ ఫిర్యాదులు సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. ప్రింటర్ పేరు, పబ్లిషర్ పేరు, ఎన్ని ప్రతులు తదితర వివరాలు లేని కరపత్రాలు, పోస్టర్లు, దేవాలయం, మసీదు, చర్చి ల్లో ప్రచారం, డబ్బు, మద్యం, బహుమతులు చీరెలు, కుక్కర్లు, గడియారాలు తదితర ఉచితాల పంపిణీ, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఎన్నికల ప్రచార సందర్భంగా తక్షణ హామీలు ఇవ్వడం, ప్రచార సమయం దాటినా తర్వాత ప్రచారం తదితర ఫిర్యాదులన్నీ సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సి విజిల్




యాప్ ద్వారా చేసే ఫిర్యాదుదారు వివరాలు తెలుపకుండా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో క్షేత్ర పరిశీలనకు అధికారిని పంపడం, 15 నిమిషాల లోపు అధికారులు సంఘటనా స్థలికి చేరుకోవడం, 30 మినిషాల్లో క్షేత్ర అధికారులు విచారించి, నివేదిక అందజేయడం, 50 మినిషాల్లో సంబంధిత ఆర్వో కి చర్యలకు చేరడం, వంద నిమిషాల్లోపు ఫిర్యాదుపై చర్యలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నైతికతతో ఓటు వేయడం సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయడం, వాటిని వాడడం పై జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్ గోపాల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం సోదరులు



తొర్రూరు, నవంబర్ 8, (మనం న్యూస్): పట్టణ, మండల కేంద్రం చెందిన సుమారు 60 మంది ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వారికి ఝాన్సీ రెడ్డి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించిందని తెలుపుతూ ముస్లిం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యార్థులు చదువులకు కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములకు యువత మరియు వివిధ వర్గాల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్రంలో మరియు పాలకుర్తి నియోజకవర్గంలో జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ గుమ్ షావలీ, మహమ్మద్ రహీం ఖాన్, షేక్ బాబా,సయ్యద్ అంజుమ్, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ గఫార్, మహమ్మద్ అన్వర్, షేక్ బేబాని,మహమ్మద్ యాదుల్, మహమ్మద్ అలీమ్ ఖాన్, మహమ్మద్ కలీమ్ ఖాన్,షేక్ యాకుబ్ పాషా, మహమ్మద్ పాషా, అహ్మద్ ఖాజా, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సైదా మరియు మహ్మద్ యాకుబ్ పాషాతదితరులు పాల్గొన్నారు.

## సువిధ యాప్ ద్వారా అనుమతులు

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ఖమ్మం, నవంబర్ 8,(మనం బ్యూరో): సువిధ యాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు సువిధ ద్వారా 424 అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. క్రొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి, క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తి చేసి, రాజకీయ పార్టీల అభ్యంతరాలు ఉంటే స్వీకరించి, ఈ నెల 10 లోగా పరిష్కరిస్తామన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పాఠశాలల పేర్లు తప్పుగా పడడంతో, పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు, ఇందులో అభ్యంతరాలు ఉంటే తెలుపాలన్నారు. ఇందులో ఖమ్మం నియోజకవర్గం నుండి పాండురంగాపురం, ఖానాపురం, కొత్తూరు, పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద తాండ, బోధ్య తాండ, నాయకన్ గూడెం, వైరా నియోజకవర్గం సమ్య తాండ, లావుడ్య తాండ, వెంకట్యా తాండ, చింతల తాండ, మధిర నియోజకవర్గం మత్కేపల్లి, పందిళ్ళపల్లి, రామకృష్ణాపురం, ఆళ్లపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి 1728 మంది ఓటర్లు ఉండడంతో ఆక్జిలరి పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి నున్న నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఏం ఆడుతున్నవ్! ఏమైంది బట్లర్..

నాలుగు సెంచరీలు.. 863 పరుగులు.. 57 సగటు.. 149 స్ట్రైక్ రేట్.. ఇదీ 2022లో ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల సారథి జోస్ బట్లర్ ఐపీఎల్లో సాగించిన విధ్వంసం. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగే బట్లర్.. గడిచిన మూడేండ్లుగా ఆ జట్టు విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. 2022 అంత కాకపోయినా ఈ ఏడాది మేలో ముగిసిన ఐపీఎల్ సీజన్లో కూడా బట్లర్ రాణించాడు. 14 మ్యాచ్లలో 392 పరుగులు చేశాడు. ఇందులో కూడా నాలుగు అర్ధ సెంచరీలున్నాయి. భారత్‌లో ఏ స్టేడియంలో మ్యాచ్ జరిగినా బంతిని బాదుడే లక్ష్యంగా బరిలోకి దిగే బట్లర్.. వన్డే వరల్ కప్‌లో మాత్రం అత్యంత చెత్త ప్రదర్శనతో నిరాశపరుస్తున్నాడు.

భారత్లో టీ20లలో వీరవిహారం చేస్తున్న బట్లర్కు వన్డేలలో మాత్రం చెత్త రికార్డు ఉంది. తాజాగా నెదర్లాండ్స్‌తో మ్యాచ్ కలుపుకుని ఇక్కడ 15 మ్యాచ్లు ఆడిన బట్లర్.. 50 ఓవర్ల ఫార్మాట్లో ఒక్కటంటే ఒక్క అర్ధ సెంచరీ (43 హయ్యస్ట్ స్కోరు) కూడా నమోదు చేయలేదంటే అతడి వైఫల్యం ఎంత దారుణంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ వన్డే ప్రపంచకప్లో బట్లర్ స్కోర్లు.. 43, 20, 9, 15, 8, 10, 1, 5గా నమోదయ్యాయి.

ప్రపంచకప్‌లో 8 మ్యాచ్లు ఆడిన బట్లర్.. 13.87 సగటుతో 111 పరుగులు మాత్రమే చేశాడు. మొత్తంగా వన్డేలలో 15 ఇన్నింగ్స్ ఆడి 12.9 సగటుతో 194 పరుగులు చేయగలిగాడు. ఒకవైపు ఇంగ్లండ్ జట్టు ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి అత్యంత చెత్త ప్రదర్శనతో స్వదేశంతో పాటు క్రికెట్ విశ్లేషకుల విమర్శల దాడిని ఎదుర్కొంటుండగా అందులో సారథి స్థానంలో ఉన్న బట్లర్ పైనే అందరి టార్గెట్ కేంద్రీకృతమైంది. వరల్ కప్ సెమీస్ రేసు నుంచి నిష్క్రమించినా.. కనీసం నెదర్లాండ్స్‌తో మ్యాచ్లో అయినా పరువు నిలుపుకునేందుకు ఆడతాడనుకుంటే బట్లర్ నేటి మ్యాచ్లో కూడా విఫలమయ్యాడు.

వరల్డ్ కప్ తర్వాత ఇంగ్లీష్ జట్టులో భారీ మార్పులు ఉంటాయని ఇదివరకే సంకేతాలు అందుతున్న నేపథ్యంలో బట్లర్ను సారథిగా తప్పిస్తారన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ పోయినా బ్యాటర్‌గా అయినా కొనసాగుతాడనుకుంటే ఈ వైఫల్యాలు బట్లర్ను పెనం మీద నుంచి పొయ్యిలో పడేసేలా ఉన్నాయి. ఇక బట్లర్ ప్రదర్శన చూశాక ఐపీఎల్లో అతడి ఆటకు ముగ్ధులైన క్రికెట్ అభిమానులు.. 'ఎసొంటెసొంటి ఇన్నింగ్సులు ఆడేటోనివి. ఏం ఆట ఆడుతున్నావ్ బట్లర్ బాయ్' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# స్టోక్స్ సెంచరీ.. రాణించిన మలన్..

- నెదర్లాండ్స్ ఎదుట భారీ టార్గెట్

నెదర్లాండ్స్‌తో మహారాష్ట్రలోని పూణే వేదికగా జరుగుతున్న 40వ లీగ్ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఇంగ్లీష్ జట్టు ఓపెనర్ డేవిడ్ మలన్ (74 బంతులలో 87, 10 ఫోర్లు, 2 సిక్సర్లు), స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ (84 బంతుల్లో 108, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) సెంచరీతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు ఆఖర్లో క్రిస్ వోక్స్ (45 బంతుల్లో 51, 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది.


ఈ మ్యాచ్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్కు వచ్చిన ఇంగ్లండ్.. ఏడో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్‌స్టో (15) మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుపడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్.. ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసిన మలన్.. రెండో వికెట్‌కు జో రూట్ (35 బంతుల్లో 28, 1 ఫోర్) 85 పరుగులు జోడించాడు.

## మిడిలార్డర్ విఫలం..

20 ఓవర్లలో 130-2గా ఉన్న ఇంగ్లండ్ స్కోరు.. తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్కూప్ ఆడబోయిన రూట్.. క్లీన్ బౌల్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ (11)తో పాటు కెప్టెన్ జోస్ బట్లర్ (5) అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ అలీ (4)దీ అదే కథ. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది.

## స్టోక్స్ - వోక్స్ భాగస్వామ్యం..

192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్తో కలిసి ఏడో వికెట్ కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్.. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాడు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4, 6, 6, 6 తో 80లలోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90లలోకి వచ్చిన స్టోక్స్.. మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్ కప్లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్.. తర్వాత 50 పరుగులు చేయడానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్లు తలా రెండు వికెట్లు తీశారు.



# జాన్వీ కపూర్ డేటింగ్ రూమర్స్

అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది జాన్వీ కపూర్. ఉత్తరాదితోపాటు దక్షిణాదిలోనూ అవకాశాలను సొంతం చేసుకుంటోంది. అయితే తాజాగా మరోసారి జాన్వీకపూర్ డేటింగ్‌పై వస్తున్న వార్తలు బీ టౌన్ లో హాట్ టాపిక్గా మారాయి. జాన్వీ కపూర్, శిఖర్ పహారియాతో డేటింగ్‌లో వున్నట్లు చాలా రోజులుగా కథనాలు వినిపిస్తున్నాయి. ఈ జంట తరచూ పార్టీలు, ఫంక్షన్స్‌లో దర్శనమిస్తున్న ఫోటోలు ఇదివరకే వైరల్ అయ్యాయి. తాజాగా వీరి ఇన్స్టాగ్రామ్ చాట్ డేటింగ్ రూమర్స్కు మళ్ళీ బలాన్ని ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఈ ఇద్దరి కామన్ ఫ్రెండ్ ఒకతను.. ఇన్స్టాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అందులో శిఖర్ పింక్ డ్రెస్ వేసుకున్న ఓ అమ్మాయితో డ్యాన్స్ చేస్తూ కనిపించాడు. ఈ వీడియో చూసిన జాన్వీ.. 'ఆ పింక్ డ్రెస్ అమ్మాయి ఎవరు' అని కామెంట్ చేసింది. దీనికి బదులుగా 'నేను నీ వాడినే' అని అర్థం వచ్చేలా బదులు ఇచ్చాడు శిఖర్. అయితే వెంటనే ఆ కామెంట్స్ డిలీట్ కూడా చేశారు. కానీ ఇంతలోనే ఈ చాట్ వైరల్ అయ్యింది. వీరి మధ్య వున్న బాండింగ్‌ని మరింతగా బలపరిచింది. కాగా జాన్వీకపూర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా వుంది. ఎన్టీఆర్ 'దేవర'తో తెలుగులోకి పరిచయం అవుతుంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా కెరీర్‌లో ఆ సినిమా బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్‌గా మిగిలిపోయింది

మనం సినిమా manamcinema

పాయల్ రాజ్‌పుత్.. తెలుగులో ఈ భామ ఆర్ఎక్స్ 100 సినిమాతో ఓవర్ నైట్ స్టార్ ఇమేజ్‌ను దక్కించుకుంది.. ఆ సినిమా తరువాత తెలుగులో డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్‌మార్‌ఖాన్ మరియు జిన్నాతో పాటు తెలుగులో చాలా సినిమాలు చేసింది పాయల్ రాజ్‌పుత్. కాగా మంగళవారం సినిమాతో పాన్ ఇండియన్ మార్కెట్లోకి ఈ భామ ఎంట్రీ ఇస్తోంది. తెలుగు, హిందీతో పాటు దక్షిణాది భాషలన్నింటిలో ఈ మూవీ రిలీజ్ అవుతోంది. హారర్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోన్న ఈ మూవీ నవంబర్ 17న రిలీజ్ కాబోతోంది. మంగళవారం సినిమాలో బోల్ డీ గ్లామర్ లుక్లో పాయల్ రాజ్పుత్ కనిపించబోతోంది. ఈ సినిమా ప్రమోషన్స్లో బిజీగా ఉన్న పాయల్ రాజ్పుత్ వెంకీ మామ సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది.తన సినీ కెరీర్లో వెంకీ మామ మూవీ ఓ బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్‌గా మిగిలిందని హీరోయిన్ పాయల్ రాజ్పుత్ చెప్పింది. వెంకీ మామలో తన వయసుకు మించిన పాత్రను చేశానని, ఆ సినిమాలో తన లుక్ అసలు బాగోదని పాయల్ రాజ్‌పుత్ చెప్పింది. వెంకటేష్ లాంటి స్టార్ హీరోతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం కావడంతో క్యారెక్టర్ నచ్చకపోయినా కూడా సినిమా చేశానని చెప్పింది. ఆ సినిమాలో నటించినందుకు రిగ్రేట్‌గా ఫీలయ్యానని, వెంకీ మామ ఓ అనుభవ పాఠంగా తన కెరీర్‌లో నిలిచిపోయిందని పాయల్ రాజ్‌పుత్ చెప్పుకొచ్చింది.. అయితే వెంకీ మామ సినిమాలో వెంకటేష్, నాగచైతన్య హీరోలుగా నటించారు. బాబీ దర్శకత్వంలో 2019లో విడుదలయిన ఈ మూవీ యావరేజ్ టాక్ సొంతం చేసుకుంది..



# కాజల్ సినిమా డైరెక్టర్ మిస్సింగ్!

షూటింగ్ మధ్యలో దర్శకులను మార్చడం తెలుగు సినీ పరిశ్రమలో ఇటీవల ట్రెండ్గా మారింది. ఈమధ్య కాలంలో అయితే సిద్దు జొన్నలగడ్డ నటించిన టిల్లు స్క్వేర్‌తో ఇది మొదలైంది. ఇక ఆ తరువాత కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న పీరియడ్ థ్రిల్లర్ 'డెవిల్' విషయంలో కూడా ఇదే సమస్య ఎదురైంది. సినిమా ఓపెనింగ్ సమయంలో ఉన్న నవీన్ మేడారం అనే దర్శకుడిని తొలగించిన తర్వాత నిర్మాత అభిషేక్ నామా దర్శకుడిగా బాధ్యతలు స్వీకరించారు. తన పేరును దర్శక నిర్మాతగా వేసుకోవడంతో పెద్ద చర్చ జరిగినా ఆయన వెనక్కు తగ్గకుండా కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇప్పుడు కాజల్ అగర్వాల్ సత్యభామ సినిమకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా సత్యభామ అనే ఫిమేల్ ఓరియెంటెడ్ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పోలీసు అధికారిణిగా నటిస్తోంది. సినిమా అనౌన్స్ చేయగానే దర్శకుడిగా అఖిల్ డేగల వ్యవహరిస్తాడు అని అధికారికంగా ప్రకటించారు.

ఈ సినిమాకి ఆయనే రచయిత అని దర్శకుడిగా కూడా ఆయనే వ్యవహరిస్తాడని కూడా వెల్లడించారు. ఈ మేరకు జూన్లో కాజల్ పుట్టినరోజు సందర్భంగా టీజర్ను కూడా విడుదల చేశారు. అయితే దీపావళి సందర్భంగా మరో టీజర్ను విడుదల చేయనున్నారు. ఇలా విడుదల చేస్తున్నట్టు పోస్టర్ రిలీజ్ చేయగా అందులో ఒక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అదేమంటే దర్శకుడి పేరును మార్చేశారు. అఖిల్ డేగల అని ఉండాల్సిన పేరును సుమన్ చిక్కాలగా మార్చారు. అంటే అఖిల్ దేగల స్థానంలో సుమన్ డైరెక్టర్ కం రైటర్‌గా బాధ్యతలు స్వీకరించాడు అన్నమాట. 'మేజర్', గూఢచారి వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన శశి కిరణ్ తిక్క 'సత్యభామ' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాబట్టి ఈ దర్శకుడి మార్పులో శశి కిరణ్ తిక్క ప్రమేయం ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.